# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 15 అక్టోబరు, 2025 | పేజీలు :08


## ‘థింక్-పేర్- షేర్’ విధానంపై ఉపాధ్యాయులకు అవగాహన

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ప్రజాపక్షం/పెద్దపల్లి :**థింక్‌పేర్ షేర్ విధానం పై ఉపాధ్యాయులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉపాధ్యాయులకు థింక్‌పేర్ షేర్ విధానం పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలో మౌనంగా ఉండే వాళ్ళు, ఇన్ యాక్టివ్ గా ఉండే విద్యార్థులను కూడా భాగస్వామ్యం చేస్తూ మంచి బోధన అందించేందుకు థింక్ పేర్ షేర్ విధానం అమలకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు.థింక్‌పేర్ షేర్ విధానం ప్రభుత్వ పాఠశాలలో అమలు చేయడానికి ముందు ఉపాధ్యాయులు దీనిపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, వారికి ఉన్న ప్రతి అనుమానాలను శిక్షణ కార్యక్రమంలో నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. థింక్‌పేర్ షేర్ విధానం వల్ల మౌనంగా ఇన్ ఆక్టివ్ గా ఉండే విద్యార్థులు ఎక్కువ మాట్లాడే వాళ్ళు అందరికీ సమానంగా మాట్లాడే అవకాశం కలిగిస్తుందని అన్నారు. బోధనలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయడం ద్వారా విద్యార్థుల విద్యా ప్రమాణాలు క్రమంగా మెరుగవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పత్తి పంట కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఇబ్బందులు కలగనివ్వొద్దు



**ప్రజాపక్షం/నిర్మల్ :**పత్తి పంట కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులు ఆదేశించారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పత్తి,సోయాబీన్,మొక్కజొన్న పంటల కొనుగోలు ప్రక్రియపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,పత్తి కొనుగోలు ప్రక్రియను నిర్ణీత సమయానికి ఎటువంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని సూచించారు.కొనుగోళ్లకు సంబంధించ ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్ కోసం కపాస్ కిసాన్ యాప్'వినియోగించాలని తెలిపారు.రైతులకు ఈ యాప్ వినియోగంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిందిగా అధికారులకు ఆదేశించారు.రైతు వేదికల ద్వారా,గ్రామాల్లో ఎవోలు,ఎఇఒలు రైతులకు ఈ యాప్ వినియోగ విధానాన్ని వివరించాలన్నారు.రైతులు పత్తి కొనుగోలు సంబంధిత సేవల కోసం టోల్ ఫ్రీ నంబర్ 18005995779 లేదా వాట్సప్ నంబర్ 8897281111 ను సంప్రదించి సమాచారం పొందవచ్చని వివరించారు.రైతుల పంటకు ఖచ్చితంగా మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.తేమ శాతం విషయంలో రైతులు నష్టపోకుండా వారికి పూర్తి వివరాలు ముందుగానే తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.జిన్నింగ్ మిల్లులలో అవసరమైన అన్ని వసతులు ఉండేలా చూడాలని,ముఖ్యంగా అగ్నిమాపక పరికరాలు తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.వేబ్రిడ్జీలకు నిర్ణీత గడువులోపే స్టాంపింగ్ చేయించుకోవాలని సూచించారు.అలాగే మొక్కజొన్న ,సోయాబీన్ కొనుగోళ్లలో కూడా రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.త్వరలోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల పంటను ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేస్తామని తెలిపారు.రైతులు తమ పంటను ప్రైవేటు వ్యక్తులకు విక్రయించవద్దని సూచించారు.ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెటింగ్ శాఖకు సంబంధించిన కపాస్ కిసాన్ యాప్ గోడప్రతులను కలెక్టర్ అధికారులు ఆవిష్కరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్,బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్,మార్కెటింగ్ అధికారి గజానంద్,ఆర్‌డిఓ రత్న కళ్యాణి,మార్క్‌ఫెడ్ అధికారి ప్రవీణ్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు బీమ్ రెడ్డి,అబ్దుల్ హాదీ,రైతులు,జిన్నింగ్ మిల్లుల యజమానులు,ఇతర అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమర్థులకే పార్టీ నాయకత్వ బాధ్యతలు

### ఎఐసిసి పరిశీలకుడు కర్ణాకట ఎమ్మెల్యే మానె శ్రీనివాస్




**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:**సంస్థాగతంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు సమర్థులను జిల్లా, బ్లాక్, మండల పార్టీ అధ్యక్షులుగా ఎంపిక చేయడమే సంఘటన్ సృజన్ అభియాన్ ఉద్దేశమని ఏఐసిసి పరిశీలకుడు, కర్ణాటక ఎమ్మెల్యే మానె శ్రీనివాస్ అన్నారు. డి సిసి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆ యన మాట్లాడారు. గ్రామస్థాయిలో పటిష్టవంతంగా పార్టీ నిరా ్మణ బాధ్యతలు జిల్లా అధ్యక్షులకే అధికంగా ఉంటుందని, అం దుకే సమర్ధత గల నాయకునికే జిల్లా నాయకత్వ బాధ్యతలు అప్పగించాలన్నదే అధిష్టానం ఉద్దేశ్యమన్నారు. కాంగ్రెస్ పా ర్టీ నూతనంగా ప్రవేశపెట్టిన నూతన విధానం పార్టీ పటిష్టత కు దోహదపడుతుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చే శారు. జిల్లా పార్టీ అధ్యక్షుడి ఎంపిక మాదిరిగానే బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ అధ్యక్షుల ఎంపిక జరుగుతుందని వివరించారు. దేశం మొత్తంలో కిందిస్థా యి కార్యకర్తల నుంచి రాష్ట్రస్థాయి నాయకత్వం వరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని నామినేటెడ్ పద్దతిన నియమించకుండా క్షేత్రస్థాయిలో బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ అనుబంధ సంఘాలు, విభాగాల అధ్యక్షులు, ముఖ్యనేతలు పార్టీ కార్యకర్తల అభిప్రాయ సేకరణ చేపట్టి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమిస్తే ప్రజలకు అందుబాటు లో ఉంటారో, ప్రజాపాలనలో భాగస్వాములై స మన్వయకర్తగా పనిచేయగలుగుతారో, అలాం టి వారిని ఎన్నుకునే ఉద్దేశ్యంతో ఈ నూతన పద్దతికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈ ని యామక ప్రక్రియ ఇప్పటివరకు ఐదు రాష్ట్రా ల్లో విజయవంతం అయ్యిందని, ఆరో రాష్ట్రంగా తెలంగాణలో ఈ ప్రక్రియ ప్రారంభించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 22 మంది ఏఐసిసి పరిశీలకులు, పిసిసి పరిశీలకులతో పాటు దే శం మొత్తంలో కా ంగ్రెస్ నూతన ఒరవడిని సృష్టించిందని పేర్కొన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్ యక్ష పదవి ఆశిస్తూ ఎవరైనా ధరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ ముగిసిన తర్వాత ఆ నివేదికను పిసిసి అధ్యక్షు డు మహేష్‌కుమార్ గౌడ్‌కు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేకి, సోనియాగాంధీకి, రాహుల్‌గాంధీకి ఇతర ము ఖ్యనేతలకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. మానకొండూర్ ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డా.కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆదేశాల మేరకు సంఘటన్ సృజన్ అభియాన్ ద్వారా పారదర్శకంగా అధ్యక్షుని ఎంపిక జరుగుతుందన్నారు. ఇందులో ఎటువంటి అనుమానాలకు తావులేదన్నారు. సమావేశంలో టిపిసిసి ఉపాధ్యక్షుడు ఆత్రం సుగుణ, చిట్ల సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, పిసిసి ప్రధాన కార్యదర్శి రహమత్ హుస్సేన్, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్‌రావు, ఉట్కూరు నరేందర్‌రెడ్డి, పిసిసి కో ఆర్డినేటర్ మ్యాదం బాలకృష్ణ, నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, ఎండి తాజ్, పులి ఆంజనేయులు గౌడ్, కర్ర సత్యప్రసన్న రెడ్డి, శ్రావణ్ నాయక్, కొరివి అరుణ్‌కుమార్, మడుపు మోహన్, పత్తి మధు, పురం రాజేశం, పత్తి కృష్ణారెడ్డి, ముస్తాక్, అబ్దుల్ రహమాన్‌లున్నారు.

## ప్రజా సంక్షేమానికి కట్టుబడి పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



**ప్రజాపక్షం/బోధన్:**తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమానికి కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. బోధన్ పట్టణంలోని టిటిడి కళ్యాణ మండపంలో బోధన్ తహసీల్దార్ విఠల్ రెడ్డి ముఖ్య అతిథులుగా నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కల్యాణ లక్ష్మి , షాది ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ పథకాల కింద 245మందికి చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. బిఆర్ఎస్ పాలనలో జరిగిన నిర్లక్ష్యానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నైతిక విలువలతో ఓటు వేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ప్రైవేట్ హాస్పిటల్ అంబులెన్స్ వారు నిర్వహిస్తున్న దోపిడిపై గట్టి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడి అధిక డబ్బులు వసూలు చేసే ఆస్పత్రుల లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. బోధన్ ఏసిపి శ్రీనివాస్, మున్సిపల్ కమీషనర్ జాదవ్ కృష్ణ, జిల్లా నాయకులు గడుగు గంగాధర్, అంతిరెడ్డి రాజిరెడ్డి, స్థానిక నాయకులు గంగా శంకర్, నాగేశ్వర రావు, పాషా మోహినోద్దీన్, తూము శరత్ రెడ్డి, దాము పాల్గొన్నారు.

## ‘ఆరోగ్య మహిళ’ పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలి

### కలెక్టర్ పమేలా సత్పతి

**ప్రజాపక్షం / కరీంనగర్ :**జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలలో ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా నిర్వహిస్తున్న ఉచిత వైద్య పరీక్షలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. నగరంలోని సప్తగిరి కాలనీ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆరోగ్య మహిళ పరీక్షల రికార్డు పరిశీలించారు. రక్తపోటు, షుగర్ వ్యాధి గ్రస్తుల వివరాలను పక్కాగా నమోదు చేసి వారికి ప్రతినెల మందులు అందజేయాలని అన్నారు. ప్రయివేట్ స్టోర్స్‌లో లభించే అన్ని మందులు ప్రభుత్వ ఆ సుపత్రిలో ఉచితంగా అందజేస్తారనే విష య ం ప్రజలకు అవగాహన



కల్పించాలని ఆదేశించారు. ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంపులలో రీస్క్రీనింగ్ పూర్తి చేయాలన్నారు. అనంతరం ఆ రోగ్య మహిళ పరీక్షల్లో భాగంగా ఈ ఆరోగ్య కేంద్రం ఆవరణ లో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ వా హనంలో 2డి ఎకో, ఎక్స్ రే, మమ్మోగ్రఫీ పరీక్షల తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్య శాఖ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సనా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## తన కొడుకు కనబడడం లేదంటూ రెండు రోజుల క్రితం పోలీసులకు ఫిర్యాదు

**ప్రజాపక్షం / సైదాపూర్ :** సైదాపూర్ మండలంలోని గోడిశాల గ్రామంలో యువకుడి ఆచూకీ కనబడడం లేదంటూ తన తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. రెండు రోజుల క్రితం మిస్ అయిన యువకుడు బావిలో మృతి చెంది కనిపించింది.. వివరాల్లోకి వెళితే గోడిశాల గ్రామానికి చెందిన వల్లెపు సంపత్ కుమారుడైన వల్లెపు రాకేష్ రెండు రోజుల క్రితం సినిమాకు వెళ్తున్నట్లు ఇంట్లో చెప్పి ఇంటి నుండి వెళ్లిపోగా తెల్లవారు జామున కూడా రాకేష్ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెంది, స్థానిక పోలీస్ స్టేషన్‌లో తన కుమారుడు కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు. మంగళవారం ఊరు పక్కనే ఉన్న వ్యవసాయ బావిలో మృతదేహం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు స్థానికుల సహాయంతో మృతదేహాన్ని బయటకు తీయగా, ఆ మృతదేహం అదే గ్రామానికి చెందిన వల్లెపు రాకేష్‌గా గుర్తించారు. ఈ విషయంపై మృతుడు రాకేష్ తండ్రి సంపత్ తన కుమారుడు బహిర్భూమికి వెళ్లి ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మృతి చెందాడని ఫిర్యాదు చేయగా, మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు.

## ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణ పరిశీలన



**ప్రజాపక్షం/గంగాధర:**గంగాధర మండల ప్రెస్‌క్లబ్ నూతన భవన నిర్మాణాన్ని మంగళవారం ఎంపిడిఒ దమ్మని రాము పరిశీలించారు. మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జారతి రాజిరెడ్డి ఆధ్వర్యంలో నూతన భవన నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కొద్ది రోజుల క్రితం భవనానికి స్లాబ్ పోయగా ఎంపిడిఒ పరిశీలించారు. త్వరలోనే నూతన భవన నిర్మాణ పనులు పూర్తి చేసి జర్నలిస్ట్ మిత్రులకు అందుబాటులోకి తీసుకొస్తామని ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు జారతి రాజిరెడ్డి అన్నారు.ఎంపిఒ గౌరీ రమేష్, పంచాయతీ కార్యదర్శి జిల్లెల్ల లచ్చయ్య పాల్గొన్నారు.

## పాఠశాల రహదారికి తాత్కాలిక మరమతులు



**ప్రజాపక్షం/వీర్నపల్లి:**మండల కేంద్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కస్తూర్బ గాంధీ పాఠశాలకు వెళ్లే దారి పూర్తిగా ఇసుక, మట్టితో పేరుకుపోయింది. పాఠశాలకు వచ్చే విద్యార్థులకు, ఉపాధ్యాయులకు రోడ్డు మార్గంలో ఇసుక పేరుకుపోవడంతో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇట్టి విషయం స్థానిక ఎస్ఐ వేములలక్ష్మణ్‌దృష్టికిరాగాతహసీల్దార్, ఎంపిడిఒ, ఎంఇఒతో చర్చించి మంగళవారం ట్రాక్టర్ యూనియన్‌ల సహకారంతో తాత్కాలికరోడ్డుమరమత్తులుచేపట్టామనితెలిపారు.

## ఈసారైనా సన్నబడ్లకు బోనస్ వచ్చేనా..?

### బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కిషన్ రెడ్డి



**ప్రజాపక్షం/ముత్తారం:** రైతులకు ఈ ఖరీఫ్ సీజన్ లో సన్న వడ్లకు బోనస్ డబ్బులు ప్రభుత్వం ఇస్తుందా..! ఇవ్వదా..? అని బిఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్ రావు,మాజీ సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూరాకుల ఓదెలు మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో రైతులు పండించిన సన్న రకం వరి ధాన్యానికి మద్దతుతో పాటు క్వింటాల్ కు బోనస్ 500 రూపాయలు చెల్లిస్తామని హామీ ఇచ్చి రైతులను నట్టేట ముంచారని,అన్నదాతలకు ముత్తారం మండలంలో సగం మంది రైతులకు బోనస్ డబ్బులు ప్రభుత్వం చెల్లించలేదని ఈసారైనా రైతులకు చెల్లిస్తారా..? లేదా అని రైతులు ఆందోళన చెందుతున్నారని, సన్న రకానికి మద్దతు ధరతో పాటు బోనస్ డబ్బులు వస్తాయనే ఆశతో కష్ట నష్టాలకు తట్టుకొని 90 శాతం రైతులు సన్న రకం వరి ధాన్యాన్ని పండిస్తున్నారని ప్రస్తుతం పంటలు చేతికి వచ్చే సమయం పడుతుండడంతో ప్రభుత్వం నుండి అన్నదాతలకు ఎలాంటి ప్రకటన రాకపోవడంతో రైతులు ఈసారి సన్న రకానికి బోనస్ డబ్బులు ఇస్తారా ఇవ్వరని సందిగ్ధం నెలకొందని వారు ఆరోపించారు. సన్న రకం ధాన్యాన్ని పండించిన వారికి మద్దతుతో పాటు ఇచ్చిన హామీ ప్రకారం గతంలో బోనస్ డబ్బులు రానివారికి, ఈ ఖరీఫ్ సీజన్ లో సన్న రకం పండించే వారికి బోనస్ డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు.

## మహిళలకు ఉచిత కుట్టుశిక్షణ ప్రారంభం

### బిఎన్‌రావు హెల్త్ ఫౌండేషన్, నాక్ సంయుక్త కార్యక్రమం




**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:**డా.బిఎన్‌రావు హెల్త్ ఫౌండేషన్ సౌజన్యంతో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్(నాక్) ఆధ్వర్యంలో మహిళల కోసం ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమం మూడవ బ్యాచ్‌ను ఘనంగా ప్రారంభించారు. కరీంనగర్ నాక్ కేంద్రాల్లో ఒక్కో బ్యాచ్‌కు 15 మంది చొప్పున నిరుపేద మహిళలను ఎంపిక చేసి శిక్షణకు చేర్చారు. ఈ శిక్షణ కార్యక్రమం ఒక నెలపాటు కొనసాగనుంది. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ డా.బిఎన్ రావు మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం, మహిళా శక్తిని మరింత ప్రోత్సహించడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. నాక్ సంస్థతో కలిసి రానున్న రోజుల్లో మరిన్ని నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సంధర్భంగా గంగాధర ప్రాంతంలో 20 మంది అనుభవజ్ఞులైన భవన నిర్మాణ కార్మికులకు ఆర్‌పిఎల్ శిక్షణను నిర్వహించి వారి జీవన ప్రమాణాల్ని మెరుగపరిచే దిశగా ఒక గొప్ప ముందుడుగు వేశామని నాక్ అసిస్టెంట్ డైరెక్టర్ రమేష్ తెలిపారు. డా.బిఎన్ రావు హెల్త్ ఫౌండేషన్ అందిస్తున్న ఆర్థిక సహకారానికి శిక్షణ కార్యక్రమాలకు నాక్ అధికారులు అభినందనలు తెలిపారు. గ్రామీణ మహిళల ఆర్థికాభివృద్ధికి, స్వయం ఉపాధి అవకాశాల సృష్టికి, వృత్తి నైపుణ్యాల పెంపుకు గణనీయమైన దోహదం జరగనుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## సిపిఆర్‌పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి



**ప్రజాపక్షం/జమ్మికుంట:**కరీంనగర్ జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారి ఆదేశానుసారం మంగళవారం వావిలాల గ్రామంలోని రైతు వేదికలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.వరుణ ఆధ్వర్యంలో అన్ని డిపార్ట్మెంట్స్ వారికి సిపిఆర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా డాక్టర్ వరుణ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడేందుకు ఉపయోపడే సిపిఆర్‌పై ప్రతి ఒక్కరూ అవగామన కలిగి ఉండాలని, కార్డియో పల్మనరీ రీసస్టిటేషన్(సిపిఆర్)పై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉన్నట్లయితే అత్యవసర పరిస్థితుల్లో వ్యక్తుల ప్రాణాలను ఎలా కాపాడగలమో అనే విషయాన్ని గ్రహిస్తే ఆపదలో ఉన్న వ్యక్తిని రక్షించుటకు వీలు కలుగుతుందన్నారు. గుండె కొట్టుకోవడం మందగించినప్పుడు చేసే అత్యవసర ప్రథమ చికిత్స గుండెపోటు, ఇతర అకస్మాత్తుగా సంభవించే సంఘటన వల్ల అత్యవసర పరిస్థిత్లు సిపిఆర్ చేయడం చాలా ముఖ్యమైన విషయమని గుర్తుంచుకోవాలన్నారు. జమ్మికుంట ఎంపిడిఒ విజయ్‌కుమార్, ఎంపిఒ వెంకటేశ్వర్లు,హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్‌రెడ్డి, ఎఇఒ అర్చన, హెల్త్ సూపర్‌వైజర్ సదానందం, నర్సింగ్ ఆఫీసర్ సాయికుమార్, ల్యాబ్ టెక్నీషియ్ రామకృష్ణ, ఫార్మసిస్ట్ రాజశ్రీధర్‌రావు, ఏఎన్‌ఎం రమ, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, యూత్‌మెంబర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణలో భాగంగా ఇండ్లను కూల్చొద్దు

### గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి, కార్యదర్శికి గ్రామస్తుల విన్నపం



**ప్రజాపక్షం/ముత్తారం :** ఖమ్మంపల్లి నుండి ఓడేడు వరకు రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రోడ్డు వెడల్పులో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇండ్లను కూల్చవద్దంటూ మంగళవారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామ ప్రత్యేక అధికారి షమీరుద్దీన్, గ్రామపంచాయతీ కార్యదర్శి మల్లేశ్వరి తో గ్రామస్తులు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రోడ్డు వెడల్పులో భాగంగా ఇళ్లను కూల్చవద్దని ప్రజలు, స్థానిక నాయకులు అధికారులను, ప్రభుత్వాలను కోరుతున్నారు. నిరుపేదలకు చెందిన ఇళ్లు, చిరు వ్యాపారుల దుకాణాలు రోడ్ల విస్తరణలో భాగంగా ఇళ్లను కోల్పోయే ప్రమాదం ఉందని, ఇండ్లను కోల్పోకుండా తమకు న్యాయం చేయాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. రోడ్డు విస్తరణ పేరుతో పేదల ఇళ్లను కూల్చడం అన్యాయమని, ఇది అమాయక ప్రజలను రోడ్డున పడేస్తుందని ప్రజలు వాదిస్తున్నారు. రోడ్ల విస్తరణకు ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించాలని, బాధితులకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ప్రతి పౌరుడికి చట్టాలపై అవగాహన ఉండాలి: ఎస్ఐ



**ప్రజాపక్షం/గంగాధర:**గంగాధర మండల కేంద్రంలోని మధురానగర్ చౌరస్తాలో సమాచార హక్కు చట్టంపై ఎస్సై వంశీకృష్ణ మంగళవారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సంర్భంగా ఎస్సై వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పారదర్శకతను నెలకొల్పడంలో సమాచార హక్కుచట్టం కీలకపాత్ర పోషిస్తుంది. ప్రభుత్వ కార్యాలయాలు, శాఖల పనితీరుపై ప్రతి పౌరుడికి సమాచారం అడిగే హక్కు ఉందన్నారు. ఈ హక్కును సరైన రీతిలో వినియోగించడం ద్వారా అవినీతిని అరికట్టవచ్చని, ప్రజా ప్రయోజనాలను కాపాడవచ్చని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పథకాల అమలులో లోపాలు, ఆలస్యం, అక్రమాలు గమనించినప్పుడు ప్రజలు భయపడకుండా ఆర్‌టిఐ ద్వారా వివరాలు అడగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామస్తులు, వ్యాపారులు, యువత పాల్గొన్నారు.

## ఆర్‌ఎస్ఎస్ ఆధ్వర్యంలో రూట్‌మార్చ్



**ప్రజాపక్షం/జమ్మికుంట:**రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా జమ్మికుంట ఖండ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ సరస్వతి శిశుమందిర్ నుంచి పురవీధుల గుండా స్వయం సేవకులు కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో ఖండ కార్యవాహ దాసరి రవీందర్, ముఖ్య అతిథి డాక్టర్ ముక్క రాజేశ్వరయ్య, ప్రధాన వక్త దేవుని మురళి, స్వయం సేవకులు పాల్గొన్నారు. జమ్మికుంట పట్టణ ప్రజలు మంగళహారతులు, పువ్వులతో స్వాగతం పలుకుతూ హింధూ ధర్మ స్థాపనకై పనిచేస్తున్న ఆర్‌ఎస్ఎస్ ప్రపంచ దేశాల ముందు ఉందని భక్త కొనియాడారు.

## బిజెపి నాయకులపై పోలీసులకు ఫిర్యాదు

**ప్రజాపక్షం/జమ్మికుంట:**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి నాయకులపై బిఆర్ఎస్ నాయకులు పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేశారు. అనంతరం సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్, మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వర్‌రావులు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న కౌశిక్‌రెడ్డిపై అవాకులు, చెవాకులు పేలితే సహించేది లేదన్నారు. ప్రజల్లో ఎమ్మెల్యేకు ఉన్న ఆదరణ చూసి ఓర్వలేకనే బిజెపి నాయకులు విమర్శలు చేస్తున్నారన్నారు. మరో మారు తమ నాయకుడిపై ఇష్టారీతిన ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో చిలుముల రామస్వామి, ఎండి జానీ, మొలుగూరి వసంత్, మంద రాజేష్, జేపి పొనగంటి శ్రీధర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## చేతుల శుభ్రంతో వ్యాధులు దూరం

**ప్రజాపక్షం/గంగాధర:**గ్లోబల్ హ్యాండ్ వాష్ డే సంధర్భంగా మంగళవారం గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలను ఐక్యరాజ్యసమితి అనుబంధ విభాగమైన యునిసెఫ్ ఆధ్వర్యంలో మూడు రాష్ట్రాల ఇంచార్జి వెంకటేష్, తెలంగాణ రాష్ట్ర యునిసెఫ్ ఇంచార్జి ఫణికుమార్, జిల్లా ఎస్‌బిఎం కో ఆర్డినేటర్లు రమేష్, వేణు ప్రసాద్‌లు సందర్శించారు. విధ్యార్థులకు ఆరోగ్యం పట్ల, చేతులు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించారు. స్వచ్ఛభారత్ మిషన్ ప్రారంభమై 11 సంవత్సరాలు పూర్తయిన సంధర్భంగా స్వచ్ఛభారత్‌కు ముందు స్వచ్ఛభారత్ తర్వాత జరిగిన మార్పులను అమలయ్యే తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వ్యక్తిగత మరుగుదొడ్లు, పరిసరాల పరిశుభ్రత, తడిచెత్త, పొడిచెత్త వేరు చేసే విధానం డ్రీం వాటర్ యాజమాన్య విధానంపై వివరించారు. ఎంపిడివో దమ్మని రాము, పంచాయతీ అధికారి గౌరీ రమేష్, పంచాయతీ కార్యదర్శులు తిరుపతి, బీర్ల రాజు, స్వప్న, మౌనిక, అంగన్‌వాడీ, ఆశాలు, వివోలు, పారిశుద్ధ్య కార్మికులు, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిక



**ప్రజాపక్షం/ముత్తారం/మంథని:** కాళేశ్వరం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నాగునూరి రమేష్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీని వీడి మంగళవారం కాంగ్రెస్ పార్టీలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకారి రాజబాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరికి మంథని క్యాంపు కార్యాలయంలో ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.

## రోడ్డును ఆక్రమించిన పందిర్ల తొలగింపు



**ప్రజాపక్షం/ముత్తారం/మంథని :** మంథని మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు మంథని లోని శ్రీపాద చౌక్ నుండి జ్యోతిరావు పూలే విగ్రహం వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న షట్టర్ దాటి ప్రధాన రహదారి వరకు వచ్చిన పందిర్లను మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ అధికారి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ సిబ్బంది, పోలీసుల బందోబస్తుతో తొలగించారు. షాపు యజమానులకు షట్టర్ లోపలికి పందిర్లు సవరించాలని, షాపు ముందు బండ్లు కూడా పెట్టరాదని అధికారులు సూచించారు.వాహనాల రాకపోకలకు ఆటంకం తొలగిపోయింది.

## వ్యక్తి అనుమానాస్పద మృతి

**ప్రజాపక్షం/ముత్తారం/మంథని:**పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపాలిటీ పరిధిలోని గంగాపురి ఎస్ఎస్‌బిఇటుక బట్టి సమీపంలో మంగళవారంఓవ్యక్తిఅనుమానాస్పదంగా మృతి చెంది ఉండడాన్ని స్థానికులు గుర్తించారు. స్థానికుల సమాచారంతో పోలీసులు సంఘటన స్థలికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. మృతుడు మంథని మండలం స్వర్ణపల్లి గ్రామానికి చెందిన ఉప్పు మహేష్(35)గా గుర్తించారు.పోలీసులు మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**ప్రజాపక్షం/ముత్తారం :** మంథని మండలంలోని ధర్మారం,గద్దలపల్లి గ్రామం లో ఇటీవల కాలంలో వివిధ కారణాలతో మృతి చెందిన లింగం రాజమల్లు,అక్క పాక గణేష్ ,తోటపెల్లి కొమురమ్మల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, మృతుల కుటుంబాలను పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తోపాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## అనుమతుల ముసుగులో జోరుగా ఇసుక అక్రమ రవాణా



**ప్రజాపక్షం/ముత్తారం :** అనుమతుల ముసుగులో జోరు గా ఇసుక అక్రమ రవాణా అడ్డు అదుపు లేకుండా తరలిపోతున్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు, ఖమ్మంపల్లి,పారుపల్లి, ముత్తారం, అడవి శ్రీరాంపూర్ గ్రామాల శివారులోని మానేరు పరివాహక ప్రాంతాల్లో అనుమతుల ముసుగులో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. ఇందిరమ్మ గృహ నిర్మాణానికి మండలంలోని అడవి శ్రీరాంపూర్, ముత్తారం ఇసుక రీచ్ ల నుండి మాత్రమే ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటలవరకు ఇసుకను ఉచితంగా తీసుకోవలసి ఉంది. ఉచితంగా తీసుకున్న ఇసుకను కూడా ముత్తారం మండల పరిధి దాటకుండా ఇసుకను రవాణా చేసుకునేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల జారీ చేసిన సంగతి తెలిసిందే.!అయితే ఇదే ఆసరాగా చేసుకున్న కొంత మంది అక్రమార్కులు రాత్రి , పగలు అనే తేడా లేకుండా ఇసుకను పరిధి దాటి తరలించుకుపోతున్నారు.దీంతో ఈ అక్రమ ఇసుక వ్యాపారం మూడు పూ లు, ఆరు కాయాలుగా సాగుతుందని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ట్రాక్టర్ కి సంబంధించిన ఇన్సూరెన్స్ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ లేని మైనర్లతో రాత్రి పగలు తేడా మైనర్లతో రాత్రి , పగలు తేడా లేకుండా అడ్డగోలుగా ఇసుక అక్రమ రవాణా జరుపుతున్నారని, ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. సంబంధిత అధికారులు ఇ సుక అక్రమ రవాణాలను అడ్డుకోవాలని పలువురు కోరుతున్నారు.

## రాజన్న ఆలయంలో ఆర్జిత సేవలు కొనసాగింపు

**ప్రజా పక్షం/ వేములవాడ :** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయ ఆర్జిత సేవలు, కోడె మొక్కులు, అన్నపూజలు భక్తుల సౌకర్యార్థం భీమన్నగుడిలోకి మార్చిన నిర్ణయాన్ని రద్దు చేస్తూ,ఆలయ ప్రాంగణంలోనే కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని భారతీయ జనతా పార్టీ స్వాగతించింది. మంగళవారం వేములవాడ రాజన్న ఆలయం ముందు మీడియా సమావేశం నిర్వహించిన బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ, ఆర్జిత సేవలను భీమన్నగుడిలో నిర్వహించాలనే ప్రభుత్వ నిర్ణయం వెలువడినప్పటి నుంచి భక్తుల మనోభావాలను కాపాడే దిశగా పార్టీ ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేపట్టింది. భక్తుల అభిప్రాయాన్ని గౌరవిస్తూ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సూచనల మేరకు ప్రభుత్వం ఆర్జిత సేవలను ఆలయ ప్రాంగణంలోనే కొనసాగించాలని ఎండోమెంట్స్ కమిషనర్ కార్యాలయం ద్వారా నిన్న సర్క్యులర్ జారీ చేయడం హర్షణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్, రాష్ట్ర నాయకులు లింగంపల్లి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం, శీలం రాజు, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు చంటి మహేష్, యువ మోర్చా లీగల్ సెల్ నాయకుడు రేగుల రాజకుమార్, వేములవాడ పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్, మాజీ పట్టణ అధ్యక్షుడు రేగుల సంతోష్ బాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి వివేక్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు మెరుగు లక్ష్మణ్, రూరల్ ప్రధాన కార్యదర్శులు తోట శేఖర్, సుంకరి సురేందర్ తదితర బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 18 న తెలంగాణ బంద్

### బిసిసంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఓరగంటి భార్గవ్ రామ్




**ప్రజాపక్షం/గొల్లపల్లి :** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లపై రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పునకు ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య ధోరణి ,ద్వంద వైఖరిని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్నిబిసికుల సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 18 న నిర్వహించ తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్ కు మద్దతు ఇవ్వాలని,అలాగే మండల కేంద్రంలో బిసిబంద్ ను విజయవంతం చేయాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఓరగంటి భార్గవ్ రామ్ కోరారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో 9 జారీ చేసినప్పటికీ అట్టి జీవో పై హైకోర్టు స్టే విధించడం బాధాకరమని అన్నారు.బిసిలకు 42 శాతం వాటా ఇవ్వవలసిందేనని బిసి సంఘాలన్నీ ఏకమై రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చారని బంద్ ను గొల్లపల్లి మండలంలో నిర్వర్తించాలని కుల సంఘాలకు ,వర్తక సంఘాలకు ,వ్యాపారస్తులకు ,అన్ని పాఠశాలలకు ,కాలేజీలకు బిసి సంక్షేమ సంఘం తరపున విజ్ఞప్తి చేస్తున్నామని పేర్కొన్నారు .18 న జరిగే లో అందరు పాల్గొని విజయవంతం చేయాలని ఓరగంటి భార్గవరావు కోరారు.

## కాంగ్రెస్‘బాకీ కార్డు’పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి 6 గ్యారంటీలతో పాటు 420 హామీలు ఇచ్చి వాటిని అమలు చేయక ప్రజలకు అనేక విధాలుగా బాకీ పడ్డారని ఈ బాకిలపై ఓట్లు అడగడానికి వచ్చే కాంగ్రెస్ నాయకులను ప్రజలు నిలదీయాలని బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోస్కుల జలంధర్ పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో మంగళవారం బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.ఆర్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపుమేరకు బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ బాకీ కార్డులను, మండల అధ్యక్షుడు గోస్కుల జలంధర్ నాయకులతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మరిచి, ప్రజలను మోసం చేసిందని కాంగ్రెస్ పార్టీ హామీలపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోకుండా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని తెలిపారు.అంతేకాకుండా గ్రామాల అభివృద్ధిని గాలికి వదిలేసి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ నాయకులు ,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడగటానికి,వచ్చిన రెస్ నాయకులకు బిఆర్ఎస్ అందజేసిన బాకీ కార్డు చూపించి ,ఈ హామీలు ఏమయ్యాయి అని నిలదీయాల్సిందిగా ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజలందరూ నిజం వైపు నిలబడి రానున్న స్థానిక ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ పార్టీకి ఓటు వేసి కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ మళ్ళీ బిఆర్ఎస్ పార్టీ గెలవాలని మళ్ళీ కే.సీ.ఆర్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోస్కుల జలంధర్ , మాజీ ఎంపీపీ నక్క శంకరయ్య ,కాంపల్లి హన్మాండ్లు,కనుకుంట్ల లింగారెడ్డి ,నేరెళ్ల గంగారెడ్డి ,నల్ల శ్యామ్ ,బోయపోతు గంగాధర్,బలభక్తుల కిషన్ ,ఆవారి చందు ,కచ్చు కొమురయ్య మండల పలు గ్రామాల బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు యూత్ సోషల్ మీడియా నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చందా హాస్పిటల్‌లో ఆరో వార్షికోత్సవ వేడుకలు




**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:**నగరంలోని ప్రముఖ వైద్య సంస్థ చందా హాస్పిటల్‌లో ఆరో వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ప్రముఖ న్యూరోసర్జన్ డాక్టర్ చందా శ్రీనివాసరావు, ప్రముఖ రేడియాలజిస్ట్ డా.లీలా శర్వాణి, ఫిజీషియన్ డా.స్వాతి, ఆసుపత్రి చైర్మన్ శంకర్‌రావు, అడ్మిన్ రాజేష్, వైద్య సిబ్బంది, హాస్పిటల్ స్టాఫ్ జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. ఈ సంధర్భంగా డా.చందా శ్రీనివాసరావు మాట్లాడుతూ చందా హాస్పిటల్ గత ఆరు సంవత్సరాలుగా ఉత్తర తెలంగాణ ప్రజలకు న్యూరో, ట్రామా విభాగాల్లో అత్యాధునిక వైద్యసేవలు అందిస్తోందన్నారు. మేము నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూ సామాన్య ప్రజలకు అందుబాటు ధరల్లో వైద్య సేవలు అందించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. ఈ వార్షికోత్సవం సందర్భంగా రోగులకోసం ప్రత్యేక ప్యాకేజీలను అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. వైద్యులు డా.లీలా శర్వాణి, డా.స్వాతిలు మాట్లాడుతూ చందా హాస్పిటల్ ప్రాంతీయ స్థాయిలో అత్యంత నమ్మకమైన వైద్యసంస్థగా ఎదిగిందని అభిప్రాయపడ్డారు. అనంతరం సిబ్బందిని సత్కరించి కేక్ కట్ చేసి వార్షికోత్సవాన్ని ఆనందంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది రోగులు పాల్గొన్నారు.

## పారమితలో స్కౌట్స్ గైడ్స్ ఇన్వెస్టిచర్ వేడుకలు

**ప్రజాపక్షం/కొత్తపల్లి:**నగరంలోని మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో స్కౌట్స్, గైడ్స్ ఇన్వెస్టిచర్ వేడుకలను పాఠశల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నూతన స్కౌట్స్ అండ్ గైడ్స్‌లకు ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవితలు స్కౌట్, గైడ్స్‌లకు స్కార్ఫ్, బ్యాడ్జిలను ప్రధానం చేశారు. ఈ సంధర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ అనేది ప్రపంచంలోనే అతి పెద్ద సేవా సంస్థ అని తెలిపారుపారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.ఇనుగంటి ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, అనూకర్‌రావు, వినోద్‌రావులు నూతనంగా స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో చేరిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సమన్వయకర్తలు,గైడ్ కెప్టెన్ , స్కౌట్స్ మాస్టర్ జిలానీలు పాల్గొన్నా రు.

## ప్రతిభ చాటిన విద్యార్థికి సన్మానం

**ప్రజాపక్షం/వీర్నపల్లి:**మండల కేంద్రంలోని ఎర్రగడ్డ తండాకు చెందిన బానోత్ అరవింద్ నీట్ లో 75వ ర్యాంకు, ఆల్ ఇండియా 1005 ర్యాంకుతో ఎంబీబీఎస్ సీటు సాధించాడు. ఈ సందర్భంగా ఎస్ఐ వేముల లక్ష్మణ్ సిబ్బందితో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్‌లో అరవిందను ఘనంగా సన్మానించారు. విద్యార్థి తల్లిదండ్రులు బానోత్ మదన్‌కాంతలకు శుభాకాంక్షలు తెలిపి, వారి కృషిని అభింనదించారు.

## బిజెపి ఆందోళనలకు దిగొచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**ప్రజాపక్షం రుద్రంగి:** బిజెపి పార్టీ అంటే అభివృద్ధికి ఆటంకం కాదని రుద్రంగి బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కర్ణావత్తుల వేణు అన్నారు.మంగళవారం స్థానిక బిజెపి నాయకులతో కలిసి ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ బిజెపి పార్టీ అభివృద్ధికి ఆటంకం కాదని హిందువుల మనోభావాలు, ఆచారాలకు ఆటంకం కలిగిస్తే పోరాటం చేస్తుందన్నారు. వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధిలో భాగంగా గర్భగుడిలో అర్జిత సేవలు, దర్శనాలను నిలిపివేయడంపై బండి సంజయ్ సూచనల మేరకు ఆందోళనలు నిర్వహించినట్లు తెలిపారు.బిజెపి పార్టీ చేసిన ఆందోళనలకు రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చి రాజన్న గర్భగుడిలో యాదావిధిగా ఆర్జిత సేవలు, దర్శనాలను కొనసాగిస్తున్నట్లు తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు.నిన్నటిరోజున కాంగ్రెస్ నాయకులు చేసిన పాలాభిషేకం వృధా అయిందని అన్నారు అదే పాలాభిషేకం రాజన్న కు చేసిన బాగుండేదని ఎద్దేవా చేశారు. హిందువుల మనోభావాలు, ఆచారాలకు ఆటంకం కలిగిస్తే బిజెపి పార్టీ తరపున పోరాటం చేస్తామని అన్నారు. ఇకముందు ఇలాంటివి జరగకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే దాసరి పరామర్శ

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెద్దపల్లి నియోజకవర్గంలో పలు కారణాలతో మరణించిన మృతుల కుటుంబాలను మంగళవారం రోజున మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్చార్జ్ దాసరి మనోహర్ రెడ్డి పరామర్శించారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని, పెగడపల్లి గ్రామానికి చెందిన గోపగోని అజయ్, రంగు రాజయ్య, చలిగంటి చిన్న సాయిల్,, ఆసంపల్లి సాయిలు, పందిళ్ళ గ్రామానికి చెందిన పోతరవేన సంపత్ భార్య శిరీష, మల్లయ్యపల్లి గ్రామానికి చెందిన కోడి సతీష్, పెద్దరాతుపల్లి గ్రామానికి చెందిన శ్రీపతి మొగిలి తండ్రి, చిన్నరాత్తుపల్లి గ్రామానికి చెందిన నాగుల్లమల్యాల రాజమౌగిలి కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్,మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతి రెడ్డి, యూత్ అధ్యక్షుడు నూనెటి కుమార్ యాదవ్,పింగిలి సత్యనారాయణ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో ఖాళీ సీట్ల కోసం దరఖాస్తులు ఆహ్వానం

### జిల్లా కోఆర్డినేటర్ దేవసేన

**ప్రజాపక్షం/పెద్దపల్లిరూరల్ :** సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పెద్దపల్లి జిల్లాలో ఐదో తరగతి నుండి 9వ తరగతి వరకు ఖాళీ సీట్ల ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని టీజీఎస్ డబ్ల్యూఆర్ఇఐఎస్, జిల్లా కోఆర్డినేటర్ దేవసేన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని పలు మండలాలలో ఖాళీలు ఉన్నాయని అందులో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పెద్దపల్లి జిల్లాలో గల బాలికలు.మల్లాపూర్, నంది మేడారం, గర్రెపల్లి, రామగుం డం, బాలురు మంథని, పెద్దపల్లి@సుల్తానాబాద్ గురుకుల పాఠశాలలలో 5వతరగతి నుండి 9వ తరగతులలో మిగిలిన సీట్ల ప్రవేశం కొరకు 17–10–2025 సాయంత్రం ఐదు గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తులు పూర్తిచేసిన అప్లికేషన్లను సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మల్లాపూర్ నందు సమర్పించాలని, దరఖాస్తు చేసుకునేటప్పుడు ప్రవేశ పరీక్ష వ్రాసి ఉంటే హాల్ టికెట్ ర్యాంక్ ధ్రువీకరణ పత్రం జత చేయాలని ప్రవేశ పరీక్ష దరఖాస్తు చేసుకొని పరీక్షకు హాజరుకాని యెడల హాల్ టికెట్ జతపరచాలని క్యాస్ట్ సర్టిఫికేట్ జిరాక్స్ సమర్పించాలని, ఆసక్తికర అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే చివరి తేదీ: 17/10/2025 సాయంత్రం 5 గంటల వరకు సమర్పించాలని తెలిపారు.

## ఉచిత పుస్తకాల పంపిణీ

**ప్రజాపక్షం/కోరుట్ల:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శ్రీసుల్తాన్ చాంద్ ట్రస్ట్, న్యూఢిల్లీ వారు 3,87,494 రూపాయల విలువ గల 954 పుస్తకాలను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నడికట్ల సందీప్ మాట్లాడుతూ విలువైన పుస్తకాలను కళాశాల విద్యార్థులు సద్వినియోగం చేసుకొని జీవితంలో మంచి స్థానం పొందాలని ఆకాంక్షించారు. కామర్స్, బిజినెస్ మేనేజ్మెంట్ కెమిస్ట్రీ హిందీ జియాలజీ జియోగ్రాఫి, ఎన్విరాన్మెంటల్ వంటి ప్రధానాంశాలకు సం బంధించిన 954 పైగా పుస్తకాలు శ్రీ సుల్తాన్ చంద్ ట్రస్ట్ న్యూఢిల్లీ ఈ పుస్తకాలు ప్రభుత్వ కళాశాలలో చదువుతన్న ఆర్థికంగా బలహీనమైన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అందించారు. అధ్యాపక బృందం కళాశాల ఇంచార్జ్ లైబ్రరీయన్ డాక్టర్ ఈ రాజకుమార్, నాన్టీచింగ్ సిబ్బంది అల్యూమిని అసోసియేషన్ , సి, పి,డిసి సభ్యులు, ఎస్ఆర్ ఆర్ కళాశాల అధ్యాపకులు,కళాశాలవిద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

## చెరువులను పరిరక్షించాలని కమిషనర్‌కు వినతిపత్రం



**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి మున్సిపల్ పరిధిలోని చింతామణి చెరువు,తమ్మల్లకుంట చెరువులను పరిరక్షించాలని కోరుతూ మంగళవారం భారతీయ జనతా పార్టీ నాయకులు మున్సిపల్ కమిషనర్ ఎం.శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ మాట్లాడుతూ ధర్మపురి పట్టణంలోని కాశెట్టివాడ, తోట్లవాడ,ముదిరాజ్ కాలనీ,ఎస్సీ కాలనీల భూగర్భ జలాల వినియోగానికి ప్రధాన నీటి వనరులైన చింతామణి చెరువు,తమ్మల్లకుంట చెరువుల పరిసరాలు పిచ్చిమొక్కలు,ప్లాస్టిక్ కవర్లతో నిండి నీరు కలుషితమవుతున్నాయని యుద్ధప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు.అలాగే వాకింగ్ ట్రాక్ పక్కన ఏపుగా పెరిగిన చెట్లతో పాటు చీకటి పడితే మందుబాబులు,జులాయిలు,ఆకతాయిల ఆగడాలతో తీవ్ర ఇబ్బందులు ఎదురవ్వడం జరుగుతున్నదని అన్నారు.చెరువులోని పిచ్చిమొక్కలు,గుర్రపు డెక్కలను పూర్తిగా తొలగించి అవసరమైన పారిశ్యుద్ధ్య చర్యలు తీసుకోవాలని కోరారు. ట్రాక్ చుట్టూ విద్యుత్ దీపాలు వెలిగించాలని పోలీస్ పెట్రోలింగ్ చేపట్టి ఆయా కాలనీవాసులకు ఊరట కల్గించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి బెజ్జారపు లవన్,పట్టణ ప్రధాన కార్యదర్శి తిరమందాసు సత్యనారాయణ,నాయకులు బండారి లక్ష్మణ్, ఆకుల శ్రీనివాస్, సురేందర్, అనిల్,మధుసూదన్, సూరజ్,నవీన్,హరీష్,రాజయ్య తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి పైకి రావాలి

### ట్రినిటీ పాఠశాలల వ్యవస్థాపకులు దాసరి మనోహర్ రెడ్డి



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** జీవితంలో ఎదగాలంటే విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ట్రినిటీ పాఠశాలల వ్యవస్థాపకులు దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున ట్రినిటీ డిగ్రీ పీజీ కళాశాల ఫ్రెషర్స్ పార్టీ ను రాఘవపూర్‌లోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపకులు దాసరి మనోహర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించి అనంతరం విద్యార్థులకు ప్రసంగిస్తూ, డిగ్రీ విద్యార్థుల భవిష్యత్తు జీవితంలో ఉన్న అవకాశాలు, మంచి స్థానాలు సాధించడానికి అవసరమైన కృషి చేయాలని అన్నారు. డైరెక్టర్ దాసరి మమతా రెడ్డి గ డిగ్రీ విద్య యొక్క విలువ, ప్రాముఖ్యత, విద్యార్థులు సాధించవలసిన నైపుణ్యాల గురించి విలువైన సూచనలు అందించారు. అనంతరం విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీమతి ఎం. నీథా రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీ ఎం. రామచందర్ , బోధనా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## చదరంగ పోటీకి ఎంపికైన దాసోహం ఆరాధ్య

### అభినందించిన సెయింట్ మేరీస్ పాఠశాల ప్రిన్సిపల్ ఫాదర్ కాసు షో రెడ్డి



**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** ఉమ్మడి జిల్లాస్థాయి చదరంగ పోటీలలో సుల్తానాబాద్ సెయింట్ మేరీస్ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని దాసోహం ఆరాధ్య ఎంపికైనట్లు ప్రిన్సిపల్ కాసు షో రెడ్డి తెలిపారు. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఈనెల 11న జరిగినటువంటి ఎస్ జి ఎఫ్ అండర్ 14, అండర్ 17 చదరంగ పోటీలలో జిల్లాలోని పలు మండలాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనగా అండర్ 14 విభాగంలో ప్రతిభ కనబరిచి రెండవ స్థానంలో సిల్వర్ మెడల్ పొంది,ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనందుకు విద్యార్థిని ఆరాధ్య ను పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ కాసు షో రెడ్డి అభినందించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని, చదరంగం క్రీడతో విద్యార్థులకు జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, పట్టుదల పెరిగి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి వెళ్తారని అన్నారు.

## జాప్యం లేకుండా సిఎంపిఎఫ్ సేవలు



**ప్రజాపక్షం/రామగిరి :** జాప్యం లేకుండా కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ సేవలను ఉద్యోగులకు అందించేందుకు కృషి చేస్తున్నామని సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్లు హరిపచౌరి, డా: కె.గోవర్ధన్ లు అన్నారు.మంగళవారం జి.ఎం కార్యాలయం నందు సంబంధిత అధికారులు, ఉద్యోగులతో ప్రయాస్ పై అవగాణ కార్యక్రమాన్ని నిర్వహించారు ముందుగా కమిషనర్ ఎన్ సి డబ్యు ఎ ఉద్యోగుల రివైజ్డ్ పెన్షన్ పేమెంట్ 355 పిపిఓ ఆర్డర్స్ ను రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు కు అందజేశారు.ఈ సందర్భంగా సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ హరిపచౌరి మాట్లాడుతూ సిఎంపిఎఫ్ లావాదేవీలు సికేర్స్ పోర్టల్ ద్వారా జ రుగుతున్నాయన్నారు. ఉద్యోగులు ఎలాంటి మధ్యవర్తు లు లేకుండా సిఎంపిఎఫ్ సేవలను పారదర్శకంగా పొందవచ్చని తెలిపారు.ఉద్యోగుల సందేహాలకు సమాధానం ఇచ్చారు. పెన్షన్ సీఎంపిఎఫ్ దరఖాస్తులు పెండింగ్ ఉండకుండా చర్యలు చేపట్టామన్నారు. జీరో పెండింగ్ స్థాయికి తీసుకువచ్చేందుకు ప్రతి ఉద్యోగి కృషి చేయాలనీ చెప్పారు.రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ ఉద్యోగుల సీఎంపిఎఫ్ వివరాలను చూసే సిబ్బంది సీఎంపిఎఫ్ అధికారులతో సమన్వయం తో పనిచేయాలని, ఉద్యోగుల ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్ లేకుండా చూడాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఫైనాన్స్ డిజియం సి.జె.సురేఖ, డివై పియం వి.సునీల్ ప్రసాద్, సీనియర్ పిఓ పి.రాజేశం, సివిల్ అధికారి మనోజ్, సిఎంపిఎఫ్ సిబ్బంది కామేశ్వర రావు, అనిత, మనోహర్,గనుల సంక్షేమ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



**ప్రజాపక్షం /మల్లాపూర్ :** రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన ప్రభుత్వ పాఠశాల విద్యార్థి సారా రుత్విక్ ను స్వర్ణకార చేతి వృత్తుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ప్రతి విద్యార్థి రిత్వికు ను ఆదర్శంగా తీసుకొని క్రీడాలతో పాటు చదువుల్లో రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ అభినందన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం అధ్యక్షుడు గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎగ్యరపు శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులు కిషన్ నరేష్, సభ్యులు శ్రీనివాస్,తిరుపతి,వీరేంద్ర చారి,రమేష్ ,శ్రీనివాస్, వెంకటరమణ, శ్రీనివాస్ ,వెంకటరమణ ,విద్యార్థి తల్లిదండ్రులు ఉన్నారు.

## సిరిపూర్‌లో కాంగ్రెస్ నాయకుల సంతకాల సేకరణ

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఓట్లను చోరీ చేసి అధికారంలోకి వచ్చిందని సిరిపూర్ మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి అన్నారు. కెమెరాకు మంగళవారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ నర్సింగరావు టిపిసిసి నాయకులు కృష్ణారావు నేతృత్వంలో సిరిపూర్ గ్రామంలో ఓటు చోర్ ను నిరసిస్తూ గ్రామంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బద్దం శేఖర్ రెడ్డి,ఏఎంసి డైరెక్టర్ నల్ల శ్రీనివాస్ నాయకులు గడ్డం లక్పతి రెడ్డి,అంజన్న,పెంట శ్రీనివాస్ సోమ నాగార్జున రెడ్డి, శ్రీధర్, మిల్క నవీన్ ,మాధవరెడ్డి ,కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి మిత్రుడి కుటుంబానికి చేయూత



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలుగా మారుతున్న నేటి తరుణంలో చిన్నతనంలో తమతో పాటు చదువుకున్న మిత్రుడు అనారోగ్యంతో మృత్యువాత పడడంతో స్నేహితులంతా కలిసి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇల్లందకుంట మండలంలోని శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన రామంచ సుక్కయ్య అనే యువకుడు గత నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. ఇల్లందకుంట హైస్కూల్‌లో 1990 91 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుతున్న స్నేహితులంతా కలిసి మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవాలని ఉద్దేశ్యంతో రూ.15 వేల రూపాయలను కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు.

## పోషక ఆహారంపై విద్యార్థులకు అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/కొత్తపల్లి:** కొత్తపల్లి మండలంలోని ఎలగందల్ గ్రామంలోని మోడల్ స్కూల్ విధ్యార్థులకు ఐసిడిఎస్ ఆద్వర్యంలో పోషకాహారంపై విధ్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిధిగా డాక్టర్ శ్రావిక హాజరై అవగాహన కల్పించారు. పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలని, కూరగాయలు, ఆకు కూరలు, పండ్లు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో ఆనందం, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అరుణ, ప్రతమ్ కో ఆర్డినేటర్ రాజేందర్,టీచర్లు,ఎఎన్ఎం,అంగన్‌వాడీకార్యకర్తలు, తదితరులున్నారు.

## 17న ఆయుర్వేద వైద్య శిబిరం

**ప్రజాపక్షం/మందమర్రి :** ప్రజా ఆరోగ్యాన్ని లక్ష్యంగా పెట్టుకుని డాక్టర్ విశ్వనాథ మహర్షి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని మాతా రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేదం సహకారంతో ఈ నెల 17వ మందమర్రి సిఇఆర్ క్లబ్ ప్రాంగణంలో ఆయుర్వేద వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరంలో ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారందరికీ మందులు ఉచితంగా అందించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. అనేక రకాల దీర్ఘకాలిక వ్యాధులకు ఆయుర్వేద పద్ధతిలో నిపుణులచే సమగ్ర వైద్యం అందించబడుతుందని, ఇంతకు ముందు శిబిరంలో వైద్యం పొందిన వారు, కొత్తగా వైద్యం పొందదలచిన వారందరూ తప్పక హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలియచేశారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి మంచి స్పందన



**ప్రజాపక్షం/ కాగజ్ నగర్ :** ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాగజ్ నగర్ పట్టణంలోని ప్రజాలైఫ్ కేర్ ఆసుపత్రిలో మంగళవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుండి మంచి స్పందన లభించింది. ఉచిత కంటి వైద్య శిబిరానికి మొత్తం 42 మంది హాజరు కాగా, వారిని పరీక్షించిన అనంతరం అందులో 21 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని నిర్వాహకులు గుర్తించారు. వారికి విడతల వారీగా ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సిర్పూర్ శాసన సభ్యులు, ఫౌండేషన్ అధ్యక్షులు డా. పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ ప్రతి మంగళవారం కంటి పరీక్షలు నిర్వహించబడునని తెలిపారు. కంటి శుక్లాలు ఉన్నవారు, కంటి చూపు మందగించిన వారు ఈ ఉచిత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## పశువులకు గాలికుంటు టీకాలు

**ప్రజాపక్షం/ పెంచికల్ పేట్ :** పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం బుధవారం నుండి వచ్చే నెల 14వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నెల రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని, కేంద్ర ప్రభుత్వం ద్వారా అందించే ఈ టీకాల కార్యక్రమం మండలంలోని అన్ని గ్రామాలలో నాలుగు నెలలు పైబడిన పశువులకు గేదెలకు వర్తిస్తుందని పశు వైద్యాధికారి డాక్టరు బి.రాకేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏ గ్రామానికి ఎప్పుడు టీకాలు వేసేందుకు వస్తామో గ్రామస్తులకు ఒక రోజు ముందుగానే డప్పు చాటింపు ద్వారా ముందస్తు సమాచారం అందించడం జరుగుతుందన్నారు. పశు పోషకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## విద్యా బోధనలో అంతరాయం కలగకుండా చర్యలు: కలెక్టర్



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** బెస్ట్ అవైలబుల్ స్కూల్ విద్యార్థుల విద్యా బోధనలో ఎటువంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రి మలుబట్టి విక్రమార్క ఆదేశించారు.బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పరిస్థితులపై మంగళవారం హైదరాబాదులో రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఉప ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ,రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో ఉన్న సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారం చేయాలని ఆదేశించారు.విద్యార్థుల విద్యా బోధనలో ఏ విధమైన ఆటంకాలు లేకుండా.చూడాలని,తల్లిదండ్రులు,పాఠశాల యాజమాన్యాలతో సమన్వయం కలిగి విద్యార్థుల ప్రయోజనాలను కాపాడాలని సూచించారు.ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని,బడుగు బలహీన వర్గాల పిల్లలకు ఉత్తమ మౌలిక వసతులతో విద్య అందించేందుకు కృషి చేస్తున్నాట్లు తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ,జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం కింద చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఇందుకోసం ప్రత్యేక అధికారులను నియమించనున్నామన్నారు. సంబంధిత శాఖల అధికారులు ఈ పథకం అమలుపై ప్రత్యేకశ్రద్ధ వహించాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)ఫైజాన్ అహ్మద్, డీఈవో భోజన్న, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖల అధికారులు సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రామ్ యువతు జాగృతి




**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం ప్రభుత్వ జూనియర్ కాలేజీ,కెజిబివి లోకేశ్వరం సంయుక్త ఆధ్వర్యంలో "డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం" ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ట్రైనర్ శ్రీ వాడేకర్ లక్ష్మణ్ ఆనందితా ఫౌండేషన్ చైర్మన్,నిర్మల్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు ప్రేరణాత్మకంగా ప్రసంగించారు.తన ఉపన్యాసంలో ఆయన మత్తు పదార్థాలు జీవితాన్ని ఎలా నాశనం చేస్తాయో,వాటి నుండి దూరంగా ఉండడం ఎంత అవసరమో వివరించారు.అలాగే లక్ష్య సాధన,ఆత్మ నియంత్రణ,మంచి స్నేహ వాతావరణం,సమయపాలన వంటి విలువలను జీవితంలో అలవర్చుకోవాలని విద్యార్థులను ఉద్బోధించారు.ఈ సందర్భంగా గాయకుడు శ్రీ తోట లక్ష్మణ్ తన మధుర గానంతో విద్యార్థులను ఉత్సాహపరిచారు.ఆయన పాడిన ప్రేరణాత్మక పాటలకు విద్యార్థులు ఉర్రూతలూగి చప్పట్లు కొడుతూ స్పందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గౌతమ్,కస్తూర్బా గాంధీ ప్రిన్సిపల్ అనసూయ వినోద్ వెంకటేశ్,ఇతర ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్ని ప్రశ్నలు అడిగి చురుకైన చర్చ జరిపారు.ఈ అవగాహన కార్యక్రమం ద్వారా యువతలో మత్తు పదార్థాల ప్రమాదం పట్ల చైతన్యం పెంపొందించడం లక్ష్యంగా ఆనందితా ఫౌండేషన్, ఇంపాక్ట్ ప్లాట్‌ఫారమ్ తీసుకున్న ఈ ప్రయత్న విద్యార్థులు, ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.

## గ్రామాలలో అభివృద్ధి పనుల వేగవంతానికి ఆదేశం



**ప్రజాపక్షం/దిల్వార్‌పూర్ :** దిల్వార్ పూర్ మండలంలోని లోలం,బన్సపల్లి గ్రామ పంచాయతీలలో ఈ రోజు డిఎల్పిఓ (జిల్లా పంచాయతీ అధికారి)లింగయ్య ఎంపిఓ(మండల పరిషత్ అధికారి) గోవర్ధన్ విస్తృతంగా పర్యటించారు.ఈ పర్యటనలో భాగంగా, లోలం,బస్సపల్లి గ్రామ పంచాయతీలకు సంబంధించిన రికార్డులను వారు క్షుణ్ణంగా తనిఖీ చేశా రు.రికార్డుల నిర్వహణ పద్ధతి పట్ల అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా,బస్సపల్లి గ్రామ పంచాయతీని సందర్శించిన అధికారులు,అక్కడ నెలకొల్పిన సెగ్రిగేషన్ షెడ్‌ను (చెత్త వేరుచేసే గదిని),శ్మశాన వాటికను (వైకుంఠధామాన్ని),నర్సరీని (మొక్కల పెంపకం కేంద్రాన్ని) పరిశీలించారు.ఈ సందర్భంగా,అధికారులు గ్రామాల్లో చే పట్టిన అభివృద్ధి పనులన్నీ వేగవంతం చే సి,నాణ్యతతో పూర్తి చేయాలని స్థానిక అధికారులు,సిబ్బందికి ఆదేశించారు. అలాగే,పత్రాల(రికార్డుల) నిర్వహణలో పూర్తి పారదర్శకత పాటించాలని వారు స్పష్టం చేశారు.ఈ పర్యటనలో వారు స్థానిక అధికారులకు, సిబ్బందికి తగు సూచనలు చేశారు.

## ప్రతి విద్యార్థి కళాశాలకు రావాలి



**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు దిలావర్‌పూర్ జూనియర్ కళాశాల అధ్యాపకులు విద్యార్థుల ఇంటి బాట పట్టారు.స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ పొంది కళాశాలకు హాజరుకాని విద్యార్థులను వారి తల్లిదండ్రులను సోమవారం,మంగళవారం రోజున కలిసి కళాశాలకు రావాలని కోరుతున్నారు.ఇంటర్మీడియట్ దశలో రానున్న 90 రోజులు కీలకమని వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో అధ్యాపకుల పర్యవేక్షణలో సన్నద్ధమైతే మంచి ఫలితాలను పొందవచ్చు అని విద్యార్థులకు తల్లిదండ్రులకు వివరించడం జరిగింది.కళాశాల ప్రిన్సిపల్ పి.సుదర్శన్ అధ్యాపకులతో సమావేశం ఏర్పాటు చేసి కళాశాలకు వివిధ గ్రామాల నుంచి వచ్చే విద్యార్థుల గ్రామాలను ఆరు క్లస్టర్లుగా విభజించి అధ్యాపక బృందాలను విద్యార్థుల ఇంటి వద్దకు పంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జయశ్రీ,అనసూయ,శోభన్ బాబు, శ్రీలత, కృష్ణ, నర్సయ్య, జైపాల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బాలల హక్కులు,బాల్య వివాహాల సమావేశం




**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని జెడ్పీఎస్ఎస్ రాజూర బాలల హక్కులు,బాల్య వివాహాలు ఆపాలని చైల్డ్ హెల్ప్ లైన నిర్మల్ జిల్లా కౌన్సిలర్ మేడం సుప్రియ, శ్రీదేవి, పద్మావతిలు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేగుంట రాజేశ్వర్ మాట్లాడుతూ చైల్డ్ హెల్ప్ లైన్ విషయం మీద బాలల హక్కులు,బాల్య వివాహాల గురించి పిల్లలకు అవగాహన కల్పించాడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు.

## ఆత్మహత్య కేసు నిందితులను అరెస్టు చేయడంలో పోలీసుల జాప్యం

**ప్రజాపక్షం/బెల్లంపల్లి:** బెల్లంపల్లి నియోజకవర్గం, వేమనపల్లి మండలం, నీల్వాయి గ్రామంలో ఇటీవల జరిగిన ఏట మధుకర్ ఆత్మహత్య ఘటనలో నిందితులను ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడంపై బెల్లంపల్లి మాజీ ఎంఎల్ఏ దుర్గం చిన్నయ్య తీవ్రంగా మండిపడ్డారు. నిందితులకు స్థానిక ఎంఎల్ఏ గడ్డం వినోద్ ఆశ్రయం కల్పిస్తూ వారిని కాపాడుతున్నారని, పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి మధుకర్ ఆత్మహత్యకు కారణమైన వారిని అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక ఎంఎల్ఏ గడ్డం వినోద్ ఒత్తిళ్ల మేరకు పోలీసులు ఇప్పటివరకు నిందితులపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని, వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, మధుకర్ ఆత్మహత్యకు కారణమైన వారిపై తక్షణమే కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని లేని పక్షంలో మధుకర్‌కు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## విద్యార్థులసమస్యల పరిష్కారానికి కృషి



**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** విద్యార్థులు ఎస్ఎఫ్ఐలో చేరి విద్యా రంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వసాకె సాయి కుమార్ పిలుపునిచ్చారు. కాగజ్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా విద్యారంగంలో అనేక సమస్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీటి, మరుగుదొడ్లు, తరగతి గదుల కొరత తీవ్రమైందని, విద్యార్థులకు డైనింగ్ హాల్లో పాఠాలు బోధిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల హక్కుల కోసం అందరూ ఎస్ఎఫ్ఐలో చేరాలని పిలుపునిచ్చారు. తక్షణమే పై సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యుడు దీపక్, విద్యార్థులు పాల్గొన్నారు.

## గాలి కుంటు వ్యాధి నివారణకు టీకాలు

**ప్రజాపక్షం/కాగజ్ నగర్ :** కాగజ్‌నగర్ మండల పరిధిలో గాలి కుంటు వ్యాధి నివారణ కోసం ప్రత్యేక టీకా కార్యక్రమం నిర్వహించబడుతుందని పశు వైద్యాధికారి డా. అడ్లూరి పరిమళ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టీకా కార్యక్రమం అక్టోబర్ 15వ తేదీ నుండి నవంబర్ 14వ తేదీ వరకు నెల రోజులపాటు జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని, మండలంలోని అన్ని ఆవులు, గేదెలు, దూడలకు ఉచితంగా టీకాలు ఇవ్వబడుతుందని తెలిపారు. గాలి కుంటు వ్యాధి నుండి పశువులు రక్షణ పొందడానికి టీకా ఎంతో అవసరమని, అందువలన పశువుల యజమానులు తమ పశువులకు తప్పక టీకాలు వేయించుకోవలసిందిగా ఆమె కోరారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి రైతు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## టీయుడబ్ల్యు (జెఐజెయు) జిల్లా ఉపాధ్యక్షుడికి మాజీ ఎంపిపి సన్మానం



**ప్రజాపక్షం /ఇబ్రహీం-పట్నం :** ఇటీవల టియుడబ్ల్యూజే ఐజేయు జగిత్యాల జిల్లా ఎన్నికలు జరిగాయి. జిల్లా అధ్యక్షునిగా చీటి శ్రీనివాస్ రావు ఎన్నికై కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కాగా గత రెండు రో జుల క్రితం టి యు డబ్ల్యు (జె ఐ జెయు) జిల్లా సమావేశం జిల్లా కేంద్రంలో జరిగింది.ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఉన్న తిమ్మాపూర్ గ్రామానికి చెందిన లోక రమణారెడ్డిని తన కార్యవర్గంలో జిల్లా ఉపాధ్యక్షుడిగా జిల్లా బాడీ నియమించింది.దీంతో మంగళవారం మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్ లోక రమణారెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాసమురళి, దేశబోయిని మల్లేష్, రాజేశుని నారాయణ,రాజేషుని రాజ్ కుమార్, బోడ వెంకటేష్ సచిన్ పాల్గొన్నారు.

# బిసి హక్కుల కోసం 18న ‘బిసి బంద్’

### జిల్లా బిసి జెఏసి చైర్మన్ పోతన్‌కర్ లక్ష్మీ నారాయణ



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** బిసి హక్కుల కోసం ఈనెల 18న బంద్ తలపెట్టినట్లు జిల్లా జెఏసి చైర్మన్ పోతనకర్ లక్ష్మీ నారాయణ అన్నారు. మంగళవారం నగరంలోని గీతభవన్‌లో బిసి హక్కుల కోసం 18న బిసి బంద్ జెఏసి ఆధ్వర్యంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర జెఏసి పిలుపు మేరకు 18న బిసి హక్కుల కోసం 18న బిసి బంద్ బంద్‌ను విజయవంతం చేయాలని అన్ని బిసి హక్కుల కోసం 18న బిసి బంద్ సంఘాలను రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలను కోరుతున్నాం. కామారెడ్డి డిక్లరేషన్‌లో హామీనిచ్చిన 42 శాతం రిజర్వేషన్ వెంటనే అమలు చేయకపోతే బిసి హక్కుల కోసం 18న బిసి బంద్ లను మోసం చేసినట్లేవతుందన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు బిసి హక్కుల కోసం 18న బిసి బంద్ లను విభజించి బలహీనపర్చాలనే దురుద్దేశ్యంతో వ్యవహరిస్తున్నాయి. బిసి హక్కుల కోసం 18న బిసి బంద్ లు ఈసారి మోసపోవరు హక్కుల కోసం ఆరాటం చేస్తున్న ప్రతి బీసీ ఒక సైనికుడిలా ముందుకు రావలన్నారు. బిసి హక్కుల కోసం 18న బిసి బంద్ లకు రాజకీయ, ఆర్థిక, విద్యా రంగాల్లో సమాన హక్కులు లభించే వరకు మా పోరాటం ఆగదు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రాజకీయ రిజర్వేషన్లు, ఉద్యోగ రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ నర్సయ్య, శంకర్, నాగరాజు, అంబదాస్‌రావు, వినోద్, మురళి, ప్రతాప్, విజయ్‌కృష్ణ, రాజు, కృష్ణ, వెంకటేష్, కిషన్, ప్రతినిధులు పాల్గొన్నారు.



## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/బైంసా :** హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కలిసి నియోజకవర్గంలోని ఇటీవలే కురిసిన భారీ వర్షాల కారణంగా రోడ్లు పూర్తిగా కొట్టుకుపోవడంతో నియోజకవర్గంలోని గిరిజన, దళిత గ్రామాల్లో ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, నూతన రోడ్ల గురించి చర్చించారు.సానుకూలంగా స్పందించిన మంత్రి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.

## నేడు బైంసాలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల



**ప్రజాపక్షం/బైంసా :** బైంసా పట్టణంలోని జిల్లా ఎస్పీ జానకి షర్మిల క్యాంప్ ఆఫీస్‌లో (బుధవారం) నాడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు బైంసా క్యాంప్ కార్యాలయంలో ప్రజల ఫిర్యాదులు స్వీకరించేందుకు అందుబాటులో ఉంటారు తెలిపారు.

## రైతులు సద్వినియోగం చేసుకోండి

**ప్రజాపక్షం/నేరడిగొండ :** నేటి నుండి వచ్చే నెల 16 వరకు మండల వ్యాప్తంగా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జాతీయ పశు వ్యాధుల నివారణ(గాలికుంటు) వ్యాధి టీకాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల పశు వైద్యాధికారి రాథోడ్ జీవన్,ఒక ప్రకటనలో తెలిపారు.ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని తద్వారా పాడి సంపదను సంరక్షించుకున్న వారమవుతామని అన్నారు.పాడి రైతులు తమ తమ పంచాయతీ పరిధిలో క్షేత్రస్థాయి పర్యటనకు వచ్చినప్పుడు సహకరించాలని కోరారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేత

**ప్రజాపక్షం/బోధన్ :** వర్ని మండలంలో ఓ సీనియర్ నాయకుడు మంగళవారం మృతి చెందడంతో మండల కాంగ్రెస్ పార్టీ తరపున వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేశారు. నిజామాబాద్ జిల్లా వర్ని మండలం వడ్డేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మామిడి పుల్లయ్య మంగళవారం మృతి చెందాడు. దీంతో వారి కుటుంబానికి వర్ని మండల కాంగ్రెస్ పార్టీ తరపున అంత్యక్రియలకు రూ. పదివేలు ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బారి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఆదా చేయండి

**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండలంలోని అయిలాపూర్ గ్రామంలో మంగళవారం విద్యుత్ అధికారులు పొలం బాట పట్టారు. విద్యుత్‌ను రైతులు ఆదా చేయాలని మోటార్లకు కెపాసిటర్లు బిగించవద్దని ట్రాన్స్ కో ఏ.ఈ రవి సూచించారు. కెపాసిటర్ వల్ల విద్యుత్ నష్టం జరుగుతుందని ట్రాన్స్‌ఫార్మర్ దెబ్బ తింటుందని దీనిని రైతులు గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు. ఈ పొలం బాటలో అయిలాపూర్ లైన్‌మెన్ లింబాద్రి సిబ్బంది పాల్గొన్నారు.

## బషీరాబాద్ ఐటిఐని సందర్శించిన కలెక్టర్



**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి :** మండలంలోని బషీరాబాద్ గ్రామంలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థను మంగళవారం జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా నూతనంగా నిర్మితమైన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌లోని మిషన్ వర్క్స్, హాస్టల్ వసతులు, పవర్ కనెక్షన్లు, ఫర్నిచర్, సివిల్ వర్క్స్, ట్రాన్స్‌పోర్ట్ తదితర అంశాలపై కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఐటిఐ ప్రిన్సిపాల్ కోటిరెడ్డి నుండి సంబంధిత వివరాలు పొందారు. శిక్షణా ప్రమాణాలపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆఫీసర్ శ్రీనివాస్, ఎటిఓ సంతోష్, తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీఓ రాజ్‌శ్రీనివాస్, సృజన్, శివ పాల్గొన్నారు.

## అడెల్లి మహా పోచమ్మ ఆలయ నిధులపై బిజెపి ఆగ్రహం

### కాంట్రాక్టర్‌కు అప్పగించిన రూ.1.58కోట్లు వెనక్కి ఇవ్వాలి



**ప్రజాపక్షం/నిర్మల్ :** సారంగాపూర్ మండలంలోని అడెల్లి మహా పోచమ్మ ఆలయ పునర్నిర్మాణానికి సంబంధించిన నిధులు, పనుల నిర్వహణ విషయంలో భారతీయ జనతా పార్టీ (బిజెపి) తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆలయ పనుల పేరిట కాంట్రాక్టర్‌కు అప్పజెప్పిన ఆలయ నిధులను వెంటనే తిరిగి ఆలయ నిధికి అప్పజెప్పాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కరిపె విలాస్ మండల కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో డిమాండ్ చేశారు.

గత ప్రభుత్వంలో అడెల్లి మహా పోచమ్మ ఆలయానికి రూ.6 కోట్ల 60 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందని విలాస్ తెలిపారు. అయినప్పటికి, అమ్మ వారి ఆలయానికి భక్తులు సమర్పించిన కానుకలు, హుండీ డబ్బుల నుంచే రూ.1కోటి 58 లక్షలు కాంట్రాక్టర్‌కు అప్పజెప్పడం వెనుక ఉన్న ప్రమేయం ఏమిటని ఆయన ప్రశ్నించారు.అలాగే, ఇతర జిల్లాల రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు ఆలయ ఆవరణలో కనీస సౌకర్యాలు లేవని, ముఖ్యంగా మహిళా భక్తులకు టాయిలెట్స్ కూడా అందుబాటులో లేకపోవడంపై ఆయన మండిపడ్డారు.ఆలయ మూల విరాట్ విగ్రహం గత రెండు సంవత్సరాల నుండి గెస్ట్ రూమ్‌లో ఉందని, గుడి నిర్మాణం పూర్తి అయినప్పటికి మూల విరాట్ ప్రతిష్టాపన ఎందుకు చేయడం లేదో చెప్పాలని బీజేపీ డిమాండ్ చేసింది.తమ డిమాండ్లు నెరవేర్చకపోతే,భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు, ఉద్యమాలు చేపడతామని బీజేపీ నాయకులు ఈ సందర్భంగా హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నరేష్, మండల సీనియర్ నాయకులు సాహెబ్ రావ్,సామల వీరయ్య,చెన్న రాజేశ్వర్, నర్సయ్య, మండల ఉపాధ్యక్షుడు తిరుమల చారి, మండల నాయకులు ప్రకాష్, శేఖర్ గౌడ్, కేవ్లానాయక్,భీమ లింగం,రామారావు,సురేష్,దేవన్న,శేఖర్ యాదవ్,రవి తో పాటు తదితరులు పాల్గొన్నారు

## సోయా పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని పాదయాత్ర




**ప్రజాపక్షం/బైంసా :** ముధోల్ నియోజకవర్గంలో రైతుల పాదయాత్రలో భాగంగా నియోజకవర్గంతో పాటు బాసరలో సోయా పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతూ బాసర సరస్వతి అమ్మవారి ఆలయం నుండి ముధోల్,బైంసా వరకు పాదయాత్రగా వెళ్లే రైతుల కోసం గ్రామానికి చెందిన సినియర్ రాజకీయ నాయుకుడు యువకుడు సిహెచ్.సాయినాథ్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రైతులకు తాగేందుకు మినరల్ వాటర్ బాటిల్ ఉచితంగా అందజేసి ఆదర్శం గానిలిచాడు.ఈ సందర్భంగా సాయినాథ్ మాట్లాడుతూ రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఏడ్చిన ఎవుసం బాగు పడినట్లు చరిత్రలో లేదన్నారు.అటు రైతు భరోసా ఇవ్వక,ఇటు రుణమాఫీ కాక,ఇప్పటికే గోదావరి నది ప్రాంతంలోని రైతులు పండించిన పంటలు నీట మునిగి రైతన్నలు పూర్తిగా నష్టపోయారని ఉన్న కొద్దిపాటి చేతి కొచ్చిన పంటను కాపాడుకున్న రైతులకు ఇప్పుడు మార్కెట్లో కొనేందుకు ఎవరు దిక్కులేరని మండిపడ్డారు.పంట దిగుబడి లేక అప్పుల పాలై అన్నదాతలు రోడ్డుమీదికి వచ్చి పాదయాత్ర చేపట్టే దుస్థితి రైతన్నలకు వచ్చిందన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి చేతికి వచ్చిన పంటలను కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు.

### నేడు ఎఐసిసి, పిసిసి పరిశీలకులు రాక

**ప్రజాపక్షం/నేరడిగొండ :** అదిలాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షుడి నియామకం కోసం నేడు ఎఐసిసి, పిసిసి పరిశీలకులు వస్తున్నందున బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆడే గజేందర్ ఆధ్వర్యంలో ఇచ్చోడలోని ఎస్సార్ ఫంక్షన్ హాల్‌లో జరిగే సమావేశానికి నియోజకవర్గంలోని కాంగ్రెస్

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** మండలంలోని రహత్‌నగర్ గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి చెందినట్లు తల్లిదండ్రులు శిరీష తెలిపారు. కృష్ణవేణి టాలెంట్ స్కూల్ బస్సు నెం. టిఎస్03యుబి4394 ను డ్రైవర్ మధు నడుపుతూ రహత్‌నగర్ రాగా ఆ సమయంలో మరణించిన బాలుని తల్లి శిరీష తండ్రి పెద్ద కుమారుడిని స్కూల్ బస్సులో ఎక్కిస్తుండగా ఆ సమయంలో3 సంవత్సరాల వయస్సు గల శ్రీకాంత్ అనే బాలున్ని ముందు ఆడుకుంటుండగా డ్రైవర్ అజాగ్రత్త, నిర్లక్ష్యంగా బస్సును ముందుకు నడపటంతో ఆ బస్సు శ్రీకాంత్ అనే బాలున్ని ఢీకొంది. తీవ్ర గాయాలైన బాలున్ని ఆస్పత్రికి తరలించే సమయంలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనపై పిఎస్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## అక్రమంగా ఇండ్లలో ఉన్న వారిని ఖాళీ చేయించిన అధికారులు

**ప్రజాపక్షం/మోర్తాడ్ :** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గంలోని మోర్తాడ్ మండల కేంద్రంలో గల డబుల్ బెడ్ రూం ఇండ్లలో అక్రమంగా ఉన్నారని అక్రమ సమాచారం అందిన మోర్తాడ్ తహసీల్దార్ కృష్ణ, ఎంపిడిఓ తిర్మల, గ్రామ పంచాయతీ కార్యదర్శి సైఫోద్దీన్, మోర్తాడ్ ఎస్సై రాములు ఇతరులతో కూడిన ప్రతినిధి బృందం పోలీసు సిబ్బందితో కలిసి కేసీఆర్ కాలనికి వెళ్లి అక్రమంగా ఆక్రమించిన ఇళ్లను ఖాళీ చేయాలని ఆదేశించారు. అనుమతి లేకుండా ఎవరైనా అక్రమంగా ఇంట్లోకి ప్రవేశిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో డబుల్ బెడ్ రూం ఇళ్లను పేద అర్హులైన కుటుంబాలకు పంపిణీ చేశారని 154ఇళ్ల పట్టాలను అప్పటి రాష్ట్ర రోడ్లు భవనాలు, శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అర్హులైన కుటుంబాలకు అందచేశారు. కాగా 69ఇళ్లు మిగిలి ఉన్నాయి. గత మూడు నెలలుగా, ప్రజలు ఇళ్ల తాళాలు పగులగొట్టి తమ వస్తువులతో లోపలికి ప్రవేశించి అక్కడే ఉంటున్నారు. సమాచారం అందిన వెంటనే, స్థానిక అధికారులు చర్యలు తీసుకొని ఈ ఇళ్లను ఖాళీ చేయాలని ఆదేశించారు. తమకు ఇల్లు లేకపోవడం వల్లే ఈ ఇళ్లలో ఉంటున్నామని ప్రజలు చెబుతున్నారు. పేద అర్హులైన కుటుంబాలకు వెంటనే ఇళ్లు పంపిణీ చేయాలని, వారు ప్రభుత్వాన్ని కోరారు.

## విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

**ప్రజాపక్షం/మోర్తాడ్ :** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు రాజరాజేశ్వర ఆగ్రో ఏజెన్సీ మోర్తాడ్ దేవరాజు 5000రూపాయల విలువ చేసే క్రీడా దుస్తులను అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా వారికి పాఠశాల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, ఫిజికల్ డైరెక్టర్ శ్యామ్, ఉపాధ్యాయులు రవీందర్, వినోద్, మోత్కురాము, అనిత, ఇందిరా, భూలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీక్షేత్ర కపిలధార మన్మథ స్వామి పాదయాత్ర కరపత్రావిష్కరణ

**ప్రజాపక్షం/బోధన్ :** బోధన్ పట్టణంలోని జంగంగల్లీలో పురాణే (పొడయ్య) మఠం ఆధ్వర్యంలో వీరశైవ జంగమ లింగాయత్ సౌజన్యంతో నిర్వహించనున్న శ్రీ క్షేత్ర కపిలధార మన్మథ స్వామి 16వ పాదయాత్రకు సంబంధించి కరపత్రాన్ని రాష్ట్ర వీరశైవ లింగాయత్ సమాజ్ ప్రతినిధి, జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర రావు దేశాయ్ చేతుల మీదుగా ఈ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా పట్టణ వీరశైవ జంగమ లింగాయత్ సమాజ అధ్యక్షులు నర్సింగ్ అప్ప, లక్ష్మ ణ పటేల్, నిర్వహకులు పురాణే అజయ్ కుమార్, పొడయ్య రాజేందర్ సమాజ ప్రముఖులు శంకరప్ప ప్రభు అప్ప, పురాణే దిలీప్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీఆర్ దేశాయ్ మాట్లాడుతూ.. కార్తీక మాసంలో అక్టోబర్ 23న ప్రారంభమయ్యే ఈ యాత్ర నవంబర్ 5న కార్తీక పౌర్ణమి నాటికి 15రోజుల పాటు సాగి, ముగియనుంది. భక్తులు భజనలతో, కీర్తనలతో పాల్గొని, మహారాష్ట్ర బీడ్ జిల్లా మంజర్ సుంభా గ్రామంలోని కపిలధార జలపాతంలో పుణ్యస్నానం చేసి, మన్మథ స్వామి జిత్త స్మారక దర్శనంతో యాత్ర ముగుస్తుంది. కావున బోధన్‌లో ఈ నెల 23వ తేదిన ప్రారంభమై సుంకిని గ్రామం వరకు ఈ యాత్రకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు.



## చెట్ల పెంపకమే భవిష్యత్తు తరాలకు గొప్ప బహుమతి

### సిబిసి ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** చెట్ల పెంపకమే భవిష్యత్ తరాలకు అందించే గొప్ప బహుమతి అని, మొక్కలు నాటి సంరక్షించుకుంటూ పర్యావరణాన్ని కాపాడుకోవటం ప్రతిఒక్కరి బాధ్యత అని భారత ప్రభుత్వ సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ ధర్మనాయక్ తెలిపారు. కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ పరిధిలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ క్షేత్ర కార్యాలయం, నిజామాబాద్ ఆధ్వర్యంలో గిరిరాజ్ గవర్నమెంట్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ ధర్మనాయక్ మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు మెరుగైన పర్యావరణంతో కూడిన భూమిని అందించటం మనందరి బాధ్యతగా గుర్తించాలన్నారు. పర్యావరణం ప్రగతిని సమన్వయం చేసుకుని ముందుకు సాగినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఈ దిశగా విద్యార్థులంతా అమ్మ పేరిట ఒక మొక్క స్ఫూర్తిని వ్యాప్తి చేయటంలో భాగస్వాములు కావలని సూచించారు. ఈ నేపథ్యంలో ప్రతిఒక్కరూ మొక్కలు నాటడమే కాకుండా ఆ ఛాయాచిత్రాన్ని తీసుకుని హ్యాష్‌ట్యాగ్‌లను నవినియోగించి సామాజిక మాధ్యమాల్లో పంచుకోవాలని సూచించారు.

**స్వచ్ఛమైన పర్యావరణాన్ని యథావిధిగా ముందు తరాలకు అందించాలి : ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి**

స్వచ్ఛమైన పర్యావరణాన్ని యథావిధిగా ముందు తరాలకు అందించాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామ్మోహన్‌రెడ్డి అన్నారు.

## ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన కలెక్టర్

### పాఠశాలలు, ఎటిసి కేంద్రాలలో సదుపాయాల పరిశీలన



**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** సిరికొండ, భీమ్‌గల్, కమ్మర్‌పల్లి మండలాల్లో కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను సందర్శించి వసతి సదుపాయాలను పరిశీలించారు. సిరికొండ మండలం చీమన్‌పల్లి గ్రామంలో కొనసాగుతున్న జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్, తరగతి గదులు, డార్మెటరీ, కిచెన్ టాయిలెట్లను పరిశీలించారు. సరైన వసతులు లేకుండా కిచెన్, టాయిలెట్స్ అపరిశుభ్రంగా ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్వహణ తీరును చక్కదిద్దాలని విద్యార్థులకు మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదే ప్రాంగణంలో కొనసాగుతున్న జడ్పీహెచ్‌ఎస్‌ను సందర్శించి అవసరమైన మౌలిక వసతులపై అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం అందించాలని సూచించారు. అనంతరం కమ్మర్‌పల్లి మండలం బషీరాబాద్, భీమ్‌గల్ మండల కేంద్రాలలో ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలకనుగుణంగా నూతనంగా నెలకొల్పిన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (టీసీ)లను కలెక్టర్ సందర్శించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

## జాన్కంపేట్‌లో గ్రోమోర్ గ్రామోత్సవ్

### జాన్కంపేట్ దత్తత గ్రామంగా ఎంపిక

### గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి




**ప్రజాపక్షం/ఎడపల్లి :** భూమికి పోషకాలు అందిస్తూ సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచాల్సిన ఆవశ్యకతపై కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ప్రతినిధులు చెప్పారు. మనం భూమి నుంచి కేవలం తీసుకోవడమే కాకుండా, తిరిగి భూమికి ఏమిస్తున్నామన్నదే ముఖ్యమని వారు పేర్కొన్నారు. రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచడం ద్వారానే భూసారాన్ని కాపాడుకోగలమని తెలిపారు. మంగళవారం ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామంలో కోరమండల్ సంస్థ ఆధ్వర్యంలో గ్రోమోర్ గ్రామోత్సవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లాలో తమ దత్తత గ్రామంగా జాన్కంపేట్‌ను ఎంచుకున్నామని సంస్థ ప్రతినిధులు ప్రకటించారు. స్థానిక సోసైటీ వద్ద జరిగిన ఈ కార్యక్రమాన్ని తహసీల్దార్ దత్తాత్రి, కోరమండల్ సంస్థ జోనల్ మేనేజర్ మనోజ్ కుమార్ లు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జోనల్ మేనేజర్ మనోజ్ కుమార్ మాట్లాడారు. జాన్కంపేట్ గ్రామాన్ని తమ సంస్థ దత్తత తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో సోసైటీ ఛైర్మన్ నరేందర్, పాఠశాల హెచ్‌ఎం జోన్స్, సంస్థ ప్రతినిధులు పాపిరెడ్డి, రమేష్, వంశీ, పురం అబయ్యా, సోసైటీ వైస్ ఛైర్మన్ ఒడ్డెన్న, సెక్రెటరి సందీప్ రైతులు పాల్గొన్నారు.

## సిపిఆర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

### డాక్టర్ వినీత్ రెడ్డి

**ప్రజాపక్షం/ఎడపల్లి :** ఆకస్మిక గుండెపోటుకు గురైన వ్యక్తులకు సకాలంలో సిపిఆర్ చేసి ప్రాణాలను రక్షించవచ్చని, దీనిపై ప్రతి ఒక్కిరికీ అవగాహన అవసరమని ఎడపల్లి మండల వైద్యాధికారి డా.వినీత్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఎడపల్లి మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సిపిఆర్ కార్డియో పల్మోనరీ రిససిటేషన్) అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిపిఆర్ పట్ల ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ప్రజా జీవితంలో ఆకస్మాత్తుగా కొందరికి గుండెపోటు వచ్చి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని, అలాంటి వారికి సిపిఆర్‌తో ప్రథమ చికిత్స అందచేస్తే ప్రాణపాయ స్థితి నుంచి బయట పడుతున్నారన్నారు. ఓ వ్యక్తికి ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్ వచ్చినప్పుడు వైద్య సహాయం అందేలోపు ఛాతీని 30సార్లు నొక్కి, 2శ్వాసలు ఇవ్వడం (30:2 రేషియో) ద్వారా గుండెను సాధారణ స్థితికి తీసుకరావచ్చని తెలిపారు. ఈ నెల 13 నుంచి 17 వరకు వారం రోజుల పాటు సిపిఆర్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయుష్ డా.వెంకటేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి ప్రాధాన్యత ఇవ్వాలి

### జిల్లా వైద్యాధికారి డా.వాణిశ్రీ

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** జిల్లాలోని గర్భిణీలకు ప్రసూతి సేవల కోసం ప్రభుత్వ ఆసుపత్రికి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ అన్నారు. మంగళవారం రోజున జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో డా. వాణిశ్రీ ఆశ నోడల్ సూపర్వైజర్ ల సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మాతా ఆరోగ్య మరియు పోషణ కార్యక్రమం లో భాగంగా గర్భిణీ స్త్రీలను గర్భధారణ అయిన మొదటి మూడు నెలల్లోనే నమోదు చేయాలని, అవసరమైన ఆరోగ్య పరీక్షలు నిర్దేశిత సమయాల్లో పూర్తి చేయాలని, ప్రసూతి సేవల కోసం ప్రభుత్వ హాస్పిటల్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ ఆసుపత్రుల లో లభించే ఉచిత సేవలు అయిన టిఫ్ఫా స్కాన్, రక్త పరీక్షలు , స్పెషల్ రూమ్స్ సౌకర్యం 24 గంటల డాక్టర్స్ పర్యవేక్షణ, ప్రసూతి శిక్షణ పొందిన వైద్య సిబ్బంది గురించి తెలియ జేయాలని, గర్భిణీ స్త్రీలు వైద్య పరీక్షల నిమిత్తంగా, ప్రసూతి కోసం "102" వాహన సేవను ఆశల ద్వారా వినియోగించు కునేల చేయాలని తెలిపారు. ప్రతిరోజూ జరాల సర్వే నిర్వహించాలనీ, అనుమానిత కేసులను పట్టణ ఆరోగ్య కేంద్రాలకు పంపించి, రక్త పరీక్షలు ఉచితంగా "టీ హబ్" ద్వారా చేయించవచ్చని,వారానికి పైగా దగ్గు, జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉన్నవారిని క్షయ వ్యాధి నిర్ధారణ కోసం తెమడ పరీక్షలు చేయించాలనీ, అవసరమైతే ఎక్స్ రే పరీక్షలు చేయించి తగిన చికిత్స అందించాలన్నారు.ఎన్. సీ. డి . స్క్రీనింగ్ లు నిర్వహించాలి అని, రక్తపోటు, మధుమేహం గల వారికి సకాలం లో మందులు అందించాలని, రెగ్యులర్ ఫాలో అప్ చేయాలని, బుధవారం, శని వారం షెడ్యూల్ ప్రకారం వ్యాధి నిరోధక టీకాల కార్య కార్యక్రమంలు నిర్వహించాలని వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, లక్ష్యాలను సాధించని సిబ్బంది వారి పనిని మెరుగు పరుచుకోవాలని అన్నారు.

ఈ సమీక్ష సమావేశంలో వైద్య అధికారి డాక్టర్ లక్ష్మి భవానీ, జిల్లా ఆశ నోడల్ అధికారి, దయామని, సి. ఎచ్ . ఓ. ఉమా మహేష్, ఎన్ సి డి నోడల్ సూపర్వైజర్ ఎ.మధుసూదన్, ఇతర ఆరోగ్య శాఖ అధికారులు, ఆశా నోడల్ సూపర్వైజర్ లు పాల్గొన్నారు.



## సూపర్ బ్రెయిన్ యోగాతో విద్యార్థులకు మేలు

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** సూపర్ బ్రెయిన్ యోగాతో విద్యార్థులకు మేలు జరుగుతుందని సూపర్ బ్రెయిన్ యోగా అనే అంశంపై గుంజీళ్ల అంతర్జాతీయ ప్రచారకులు అందె జీవన్‌రావు అన్నారు. మంగళవారం ఇందల్వాయి మండలంలోని తిర్మన్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో 'సూపర్ బ్రెయిన్ యోగా' అనే అంశంపై గుంజీళ్ల అంతర్జాతీయ ప్రచారకులు అందె జీవన్‌రావు కార్యశాల నిర్వహించారు.ఈ కార్యశాలలో రాష్ట్ర అవార్డు గ్రహీత గుంజీళ్ల మస్టార్‌గా పేరొందిన అందె జీవన్‌రావు సూపర్ బ్రెయిన్ యోగ ప్రాముఖ్యతను వివరిస్తూ దీనిని మెదడును చురుకుదనం చేసే వ్యాయామంగా అంతర్జాతీయతంగా సాధన చేస్తున్నారని, సూపర్‌బ్రెయిన్ యోగా అనేది గుంజీళ్ల మెరుగైన విధానమని, విద్యార్థులతో గుంజీలు తీయించే పద్ధతిని మన దేశంలో శిక్షగా భావించడంతో పాఠశాలలో ఈ పద్ధతి కనుమరుగవుతున్న తరుణంలో పాశ్చాత్య దేశాలలో ఇది సూపర్ బ్రెయిన్ యోగా అనే ఆధునిక పేరుతో ప్రాచుర్యంలోకి వచ్చిందని జీవన్‌రావు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్, అనిల్‌కుమార్, సునంద, రూప పాల్గొన్నారు.




## కుల గణన చేసిన ఆపరేటర్స్‌కి వెంటనే డబ్బులు చెల్లించాలి

### బిఆర్‌ఎస్ నాయకులు డిమాండ్

**ప్రజాపక్షం/కోటగిరి :** కుల గణన చేసిన ఆపరేటర్స్‌కి వెంటనే డబ్బులు చెల్లించాలని బిఆర్‌ఎస్ మండల యువజన విభాగం నాయకులు గంగా ప్రసాద్ గౌడ్ ఆరోపించారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల పరిషత్ కార్యాలయం ఎదుట వారు నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడారు. కులగణన సర్వేలో వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్ చేసేందుకు నిరుద్యోగ యువకులను పెద్ద ఎత్తున వాడుకోవడం జరిగిందని ఆరోపించారు. సర్వేలో వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్ చేసేందుకు నిరుద్యోగ యువకులకు ఒక్కో దరఖాస్తుకు సుమారు రూ. 50వరకు ఇస్తామని హామీ ఇచ్చి నిరుద్యోగులతో పనులు చేయించుకోవడం జరిగిందన్నారు. సంవత్సరం గడుస్తున్న ఇప్పటి వరకు దరఖాస్తులను ఆన్‌లైన్ చేసిన నిరుద్యోగ యువకులకు మాత్రం డబ్బులు చెల్లించ లేదని మండిపడ్డారు. ఇకనైనా ఆపరేటర్స్‌కి వెంటనే డబ్బులు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## భారతీయ ధర్మానికి పట్టుగొమ్మ అధ్యాత్మిక భావన : కంకణాల రాజేశ్వర్

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** భీమ్‌గల్ పట్టణానికి చెందిన ప్రముఖ కవి, రామన్నపేట్ చరిత్ర గ్రంథ రచయిత, చరిత్ర పరిశోధకుడు, వ్యాఖ్యాత, బహుముఖ ప్రజ్ఞాశాలి, ఆధ్యాత్మిక ప్రచారకుడు కంకణాల రాజేశ్వర్‌ను ఎడపల్లి శ్రీ గురుదత్త ఆశ్రమ వ్యవస్థాపకులు నాగసాధు కైవల్య దత్తానందగిరి స్వామి సోమవారం సప్తమి రోజున శాలువ కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధ్యాత్మిక బోధనలు, ఆధ్యాత్మిక విలువలు, ఆధ్యాత్మిక ధార్మిక సూఏత్రాలను విరివిగా ప్రచారం చేస్తూ విధేయుడుగా ఉంటూ ఆశ్రమాలు, ఆలయాలు వృద్ధి చెందాలని గురువుల వద్ద గురువులు ఇచ్చే సన్మార్గం, నైతిక, ఆధ్యాత్మిక, ధార్మిక శిక్షణనిచ్చే సత్కార్యాల్ని ఆలయ ఆశ్రమాల వార్షికోత్సవాలను మహారాజుల పుణ్యతిథుల్ని, ఆరాధన మార్గాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తూ ప్రజలందరూ యజ్ఞ యాగాదుల్లో పాల్గొనేటట్లు పలువురితో సంప్రదించి సంభాషిస్తూ స్వయంగా తాను కూడా పాల్గంటూ మనసా వాచా కర్మణా వ్యవహరిస్తున్న ఆశ్రమల అభివృద్ధే శ్రేయస్సుగా ధ్యేయంగా కార్యాచరణను రూపొందించడంలో ప్రధాన భూమికను పోషిస్తున్న త్యాగశీలి, సుగుణవంతుడు రాజేశ్వర్ అన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్
మాదాసు శ్రీనివాస్



**ప్రజాపక్షం/గజ్వేల్ :** మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అనేక కష్టాల నడుమ శ్రమించి పండించిన మొక్కజొన్న పంట కొనుగోలుకు ప్రభుత్వం ముందుకు రాకపోవడం సిగ్గుచేటని నిలదీశారు. దీంతో రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకొని వెంటనే కొనుగోలుకు చర్యలు చేపట్టాలని సూచించారు. మొక్కజొన్న పంట కోతకు వచ్చి రోడ్లపై మక్కలు ఆరబోసి మద్దతు ధర కోసం ఆశగా ఎదురు చూస్తున్న రైతులకు నిరాశనే ఎదురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాలతో పంట సరైన దిగుబడి రాక బాధ పడుతున్న రైతులకు బహిరంగ మార్కెట్లో ధర లేకపోవడం, పంటను కోసి పదిహేను రోజులు దాటినా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. కేంద్రం మక్కజొన్న క్వింటాలుకు రూ 2400 ధర నిర్ణయించినప్పటికీ మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడంతో బహిరంగ మార్కెట్లో తక్కువ ధరకు విక్రయించుకోవాల్సిన దుస్థితి నెలకొందని తెలిపారు. ఈ ప్రభుత్వానికి రైతుల పట్ల, వ్యవసాయం పట్ల నిర్లక్ష్య ధోరణి నిరూపితం అయిందని, రైతులు ఒకవైపు యూరియా కోసం పడరాని పాట్లు పడిన రోజులు మరువక ముందే మరో వైపు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక రైతులు ఉసురు పోసుకుంటున్నట్లు చెప్పారు. ప్రభుత్వానికి ఏ మాత్రం రైతుల పట్ల చిత్తశుద్ధి ఉన్నా వెంటనే మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర అందించాలని, లేని పక్షంలో రైతుల పక్షాన బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటాన్ని చేస్తామని వివరించారు.

# మహిళపై అత్యాచారం, హత్య




పాత నేర చరిత్ర ఉన్నవ్యక్తి అరాచకం
వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పి

**ప్రజాపక్షం/మెదక్ :** పాత నేర చరిత్ర ఉన్న మృగానికి రెండు రోజుల్లో జీవిత ఖైదు పడుతుంది... అంతకు ముందే ఓ మహిళపై విచక్షణ రహితంగా అత్యాచారం చేసి దారుణంగా హత్య చేశాడు. గిరిజన మహిళను చెట్టుకు కట్టేసి వివస్త్రను చేసి అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడు చిక్కాడు. రెండు రోజుల్లో జీవిత ఖైదీ శిక్ష పడుతుందన్న ఉద్దేశ్యంతో వెళ్ళే ముందు అమాయక మహిళ ప్రాణాలు తీసిన మృగాన్ని పోలీసులు గుర్తించారు. ఇదే తరహాలో మహిళలను హత్య చేసిన కేసులో సోమవారం జడ్జి నిందితుడు ఫకీర నాయక్ కు జీవిత ఖైదు విధించింది. పాత నేరస్తుడిని గుర్తించిన పోలీసులు అదుపులోకి తీసుకుని ఇందుకు సంబంధించిన వివరాలను మంగళవారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మెదక్ జిల్లా ఎస్పిడివి శ్రీనివాస రావు వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా వర్ని మండలం సేవాలాల్ తండాకు చెందిన ఫకీర నాయక్ ప్రస్తుతం సంగారెడ్డి జిల్లా వట్పల్లి మం దలం అంబోజి గూడలో నివాసం ఉంటున్నాడు. గతంలో జిల్లాలోనే ఫకీర నాయక్ పై ఏడు కేసుల వరకు ఉన్నాయి. మెదక్ పట్టణంలో ఇదే తరహాలో అత్యాచారం చేసి హత్య చేశాడు. అలాగే మరో మహిళను కల్లు దుకాణంలో అత్యాచారం చేసేందుకు ప్రయత్నించాడు. మహిళను దారుణంగా చంపిన వ్యవహారం పై సీరియస్ గా తీసుకున్న జిల్లా ఎస్పీ ఇద్దరు డీఎస్పీ లతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి విచారణ జరిపారు. ఇక వైన్స్ వద్ద మద్యం తీసుకుంటున్న సీసీ కెమెరాలో గుర్తించి విచారణ జరుపగా మహిళలను దారుణంగా అత్యాచారం చేసి హత్య చేసింది పాత నేరస్తుడు ఫకీర నాయక్ గా గుర్తించారు. అయితే మరో మహిళ హత్య కేసులో జిల్లా జడ్జి నిందితుడికి జీవిత ఖైదీ శిక్ష విధిస్తూ సోమవారం తీర్పు ఇచ్చారు. అక్కడికి వచ్చిన నిందితుడిని అదుపులోకి తీసుకుని హత్య స్థలంలో నుంచి తీసుకు వెళ్లిన ముక్కుపుడక, హత్య కు ఉపయోగించిన రాయి, కట్టే, చర్చి వద్ద పార వేసిన బట్టలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎలాగు శిక్ష పడుతుందన్న ఉద్దేశ్యంతోనే నిందితుడు ఈ ఘాతుకానికి పాడినట్లు తెలుస్తుంది. కాబటి వెళ్ళే ముందు కోరిక తీర్చుకోవాలని అడ్డా కూలిని పొట్టన పెట్టుకున్నట్లు చెబుతున్నారు. ఎస్పీ మహేందర్, మె దక్, తూప్రాన్ డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్,సిఐజార్జ్,ఎస్ఐ అమర్‌లు పాల్గొన్నారు.

**పోలీసులను అభినందించిన ఎస్‌పి**

మహిళా హత్య కేసు త్వరగా ఛేదించి నిందితుడిని పట్టుకున్న పోలీస్ లను జిలాఎస్‌పి శ్రీనివాస రావు అభినందించారు. నిందితుడిని పట్టుకోవడంలో కృషి చేసిన ఇద్దరు డిఎస్‌పి లు, మెదసిఐ తో ఎస్ఐ అమర్ ల, సిబ్బంది నర్సింలు, ప్రశాంత్, నాగరాజు, విజయ్ ప్రశంసా పత్రాలతో పాటు నగదు పుష్కరం అందజేశా రు.

# ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

బాలికల పట్ల ఎవ్వరైనా అసభ్యకరంగా
ప్రవర్తిస్తే చట్టరీత్యా శిక్షార్హులవుతారు
హేమ భార్గవిడిస్ట్రిక్ట్ ఉమెన్ అండ్ చైల్డ్
వెల్ఫేర్ ఆఫీసర్ మెదక్ డిస్ట్రిక్ట్
రంజిత్ రెడ్డి నర్సాపూర్
సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్




**ప్రజాపక్షం/నర్సాపూర్ :** జాతీయ, రాష్ట్ర, మెదక్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమం పురస్కరించుకొని నర్సాపూర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ న్యాయవాది పి. సుధాకర్, నర్సాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రంజిత్ రెడ్డి, డిస్ట్రిక్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫర్ ఆఫీసర్ హేమ భార్గవి, నర్సాపూర్ మండల ఎం.ఈ.ఓ. తారా సింగ్, లోక్ అదాలత్ లీగల్ సర్వీస్ న్యాయవాది మధు శ్రీ శర్మ, స్వరూపారాణి లు మాట్లాడుతూ ముందుగా విద్యార్థులకు అంతర్జాతీయ బాలికల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం వీరు అంతర్జాతీయ బాలికల దినోత్సవ ప్రాముఖ్యతను తెలియజేస్తూ, విద్యార్థులు భారత రా జ్యాంగం ద్వారా కల్పించిన హక్కులను సంపూర్ణంగా అందుకోవాలన్నారు, దేశంలో బాలికల రక్షణ కోసం భారత రాజ్యాంగం ద్వారా పలు చట్టాలను రూపొందించినప్పటికీ అట్టి చట్టాలను బాలికలు తమ తమ ఆత్మ ధైర్యంతో తమ రక్షణకు చట్టాలను సద్వినియో గం చేసుకొని సమస్యల నుండి రక్షించుకొని, చట్టబద్ధంగా సమస్యలను అంతమొందించి సమాజంలో స్ఫూర్తిగా నిలవాలి అన్నారు, తలెత్తినప్పుడు రక్షణ పొందేందుకు 100 కాల్ ద్వారా కానీ, షీ టీం కు గాని ఫోను ద్వారా సమాచారం ఇచ్చిన వెంటనే తక్షణమే ప్రత్యక్ష సహాయం అందుకోవచ్చు అన్నారు, చదువుకొని విజ్ఞానవంతులుగా ఎదిగి ఉన్నత శిఖరాలకు చేరుకోనుటకు బాల్యవివాహాలను నిర్మూలించాలన్నారు. నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ న్యాయవాది పి.సుధాకర్, నర్సాపూర్ సబ్ ఇ న్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రంజిత్ రెడ్డి, నర్సాపూర్ తాలూకా ఐసిడిఎస్ సిడిపిఓ హేమాభార్గవి, నర్సాపూర్ ఎం.ఈ.ఓ. తారా సింగ్, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ న్యాయవాదులు సి.హెచ్. స్వరూప రాణి, మధు శ్రీ శర్మ, రాజు నాయక్, ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత, హబ్ కోఆర్డినేటర్ సంతోష, జెండర్ కోఆర్డినేటర్ కవిత, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## కల్వకుంట గ్రామంలో వైద్య అధికారుల పర్యటన



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండలం కల్వకుంట గ్రామంలో జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు కల్వకుంట గ్రామంలో ఇంటింటికి తిరిగి వైద్యాధికారులు పరిశుభ్రతను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇంటింటికి తిరిగి పరిశుభ్రతను పరిశీలించడం జరిగింది. గ్రామంలో పరిశుభ్రత మంచిగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ కొండయ్య, హెచ్ఈఓ రామారావు, ఏఎన్ఎం అరుణ కుమారి, ఆశ వర్కర్లు పద్మ , ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో బాకీకార్డుల పంపిణీ



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ నాయకులు ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ మోసపూరిత హామీలను ఎండగడుతూ బాకీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు మోసపూరిత హామీలతో గద్దెనెక్కిందని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఎండగడుతూ ప్రతి ఇంటింటికి తిరుగుతూ బాకీ కార్డులను అందించామన్నారు. 22 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు రైతుబంధు, కళ్యాణ లక్ష్మి తులం బంగారం, రైతు రుణమాఫీ, వృద్ధులకు పెన్షన్, నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు, విద్యార్థినిలకు స్కూటీ, దివ్యాంగులకు 6 వేల పెన్షన్ ఇస్తామని చెప్పి మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజలు సరైన గుణపాఠం చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బిజ్జా సంపత్, మాజీ ఎంపిటిసి బాల్ రెడ్డి, వెంకటస్వామి, మాజీ సొసైటీ చైర్మన్ కిష్టారెడ్డి, గ్రామ అధ్యక్షుడు చల్మెటి నాగరాజు, బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులురంజిత్ గౌడ్, యూత్ అధ్యక్షులు మావురం రాజు, చంద్రం, లచ్చపేట రాములు గౌడ్, పంపరి శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శివను అభినందించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/-కొల్చారం** మండలం లోని పోతం శెట్ పల్లి టి జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన తాటి బెల్లం టి పాయింట్ ప్రొపరేటర్ శివకుమార్ మంగళవారం నాడు నర్సాపూర్ శాసనసభ్యులు వాకిటి సునీత లక్ష్మారెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఏడుపాయల దుర్గాభవాని మాత దర్శనానికి వెళ్లే భక్తులకు మరియు మెదక్ నుండి హైదరాబాద్ వెళ్లే వాహనాలు దారులకు సైతం అందుబాటులో ఉండే విధంగా జాతీయ రహదారి పక్కనే తాటి బెల్లం టి పాయింట్ ఏర్పాటు చేసి సేద తీర్చుతున్న ప్రొపైటర్ శివ, చందులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో యువత మండల అధ్యక్షులు సంతోష్ రావు, మాజీ సర్పంచులు ఎంపిటీసీ లు కొమ్ముల యాదగౌడ్, చిట్యాల యాదయ్య, సాయిని సిద్దిరాములు, నంగునూరి గోరీ శంకర్, సోమా నర్సిములు ఉన్నారు.